01ATP20F_01ATP20F.qxd 21-09-2025 AM 12:04 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

ఆదివారం 21 సెప్టెంబర్ 2025 పేజీలు : 04

బెంగళూరులో ఘనంగా సెంట్రల్ సిల్క్ బోర్డు వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

సెంట్రల్ సిల్క్ బోర్డు వ్యవస్థాపక దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ఇతర అధికారులు

అనంతపురం, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త బ్యూరో

సెంట్రల్ సిల్క్ బోర్డు 76వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు బెంగళూరులోని డాక్టర్ బాబు రాజేంద్ర ప్రసాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్‌లో ఘనంగా జరిగాయి. దేశం నలుమూలల నుండి సిల్క్ రైతులు, నేతన్నలు, సిల్క్ రీలర్లు , శాస్త్రజ్ఞులు, అధికారులు, నూతనంగా సెలెక్ట్ అయిన 120 మంది సైంటిస్ట్‌లు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ వేడుకలో ముఖ్య అతిథిగా అనంతపురం ఎంపీ జి. అంబికా లక్ష్మీనారాయణ పాల్గొని సెరికల్చర్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించి బెస్ట్ ఇన్స్యూట్ అవార్డును ప్రదానం చేశారు. తన ప్రసంగంలో ఎంపీ గారు పట్టు పరిశ్రమ అభివృద్ధిలో 75 ఏళ్ల సేవలను కొనియాడారు. భారత పట్టు ఎగుమతులు 3 లక్షల నుంచి 2365 కోట్లకు పెరగడం గర్వకారణమని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో రైతుల సంక్షేమం కోసం మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద సెరికల్చర్‌ను చేర్చాలని, కిలో పట్టుగుళ్లకు ఇచ్చిన రూ.50 ప్రోత్సాహకాన్ని మళ్ళీ ప్రారంభించాలని కేంద్ర-రాష్ట్ర

ప్రభుత్వాలను కోరారు. అలాగే సిల్క్ సమగ్ర 2 పథకం కింద షెడ్ల నిర్మాణానికి ఆర్థిక సహాయాన్ని రూ.12 లక్షల పెంచి 50, 25, 25 శాతాల భాగస్వామ్యంతో రైతులకు మరింత మద్దతు ఇవ్వాలని సూచించారు. పట్టుపురుగు త్యాగం మనకు ఉపాధి మాత్రమే కాదు, జీవన విలువలకూ ప్రతీక అని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో లోక్‌సభ సభ్యులు డా. కె. సుధాకర్, టెక్స్‌టైల్స్ మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ (సిల్క్) పద్మిని సింగ్లా , సెంట్రల్ సిల్క్ బోర్డు మెంబర్ సెక్రటరీ శివకుమార్ ఉన్నతాధికారులు, దేశం నలుమూలల నుండి వచ్చిన శాస్త్రవేత్తలు, రైతులు, నేతన్నలు, ప్రతినిధులు పాల్గొన్నారు.

అనంత లో ఆర్డిటి సేవలు ఇక కొనసాగేనా?

ఎఫ్ సి ఆర్ ఏ అనుమతులు రాకపోతే ... ఐదు దశాబ్దాలుగా చేసింది ఎంతో కొనసాగింపుకు ఎదురుచూపులు

అనంతపురం, సెప్టెంబర్ 20, (ప్రభాత వార్త బ్యూరో)

దేశంలోనే రాజస్థాన్ లో జైసల్మీర్ మీరు తర్వాత అత్యంత వెనుకబడిన, వర్షాభావ ప్రాంతంగా ఉమ్మడి అనంతపురం జిల్లాకు పేరుంది. దశాబ్దాలుగా వరస కరువులకు అనంత రైతులు మోసపోతూ వస్తున్నారు. కరువు నివారణ చర్యలతో పాటు ఇతర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఒకవైపు పాలక ప్రభుత్వం చేస్తుంటే మరొకవైపు ప్రముఖ స్వచ్ఛంద సంస్థ రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ (ఆర్డిటి) నిరంతరం చేస్తూనే ఉంది. ఐదు దశాబ్దాలుగా పాలక ప్రభుత్వాలకు పోటీగా కార్యక్రమాలు నిర్వహిస్తూ గ్రామీణ ప్రజల నుంచి నీరాజనాలు పొందుతోంది. ఆర్డిటి, ఇతర స్వచ్ఛంద సంస్థలు చేసిన కృషి ఫలితంగా గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నో మార్పులు చోటు చేసుకున్నాయి. ఇంకా మార్పులు, అభివృద్ధి, సంక్షేమ, సేవా కార్యక్రమాలు కొనసాగాల్సిన అవసరం ఎంతో ఉంది. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో పలు జిల్లాల్లో ఆర్ డి టి కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ప్రధానంగా ఉమ్మడి అనంతపురం జిల్లాలో రాబోయే రోజుల్లో ఆర్డిటి సేవలు కొనసాగాలంటే ఎఫ్ సి ఆర్ ఏ అనుమతులు తప్పనిసరి. విదేశాల్లో ఫెడ్రర్ ఫౌండేషన్ (యూఎస్ఏ), ఫౌండేషన్ విన్సెంట్ ఫెర్రర్ (స్పెయిన్) లాంటి సంస్థలు దాతలతో విరాళం సేకరించి ఆర్ డి టి కి పంపుతూ వస్తున్నాయి. ఎఫ్ సి ఆర్ ఏ అనుమతులు రద్దు కావడంతో ఆ విధంగా వచ్చే విదేశీ నిధులు ఆర్డిటి కీ పూర్తిగా ఆగిపోయాయి. ప్రతి ఏటా 350 నుంచి 500 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు ఆగిపోయాయి అంటే వివిధ పథకాల కింద లబ్ధి పొందే ప్రజలు ఏ విధంగా ఇబ్బంది పడుతున్నారో అర్థం చేసుకోవచ్చు.. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో 1969లో ఏర్పడిన ఆర్ డి టి సంస్థ ఇప్పటివరకు వివిధ పథకాల కింద రాజకీయాలకు అతీతంగా ఎన్నో అభివృద్ధి, సంక్షేమ, సేవ కార్యక్రమాలు చేపట్టి ప్రజల జీవితాల్లో వెలుగు నింపింది. ఇప్పటివరకు ఆర్డిటి చేసిన అభివృద్ధి కార్యక్రమాలను కొన్ని పరిశీలిద్దాం.. దేశంలో ఏ రాష్ట్రంలో తుఫాన్లు వచ్చినా తక్షణ సహాయ కార్యక్రమాలకు ముందు ఉంటూ వచ్చింది. ఆంధ్రప్రదేశ్లో దివి సీమ సైక్లోన్, గుజరాత్ భూకంపం, తమిళనాడు పాండిచ్చేరిలో సునామి, విశాఖపట్నం సైక్లోన్, చెన్నై, కర్నూల్, నెల్లూరు లో వరదలు వచ్చినప్పుడు ఆర్డిటి బృందాలు సహాయక చర్యలు

చేపట్టాయి. ఇకపోతే ఆర్డిటి తరఫున ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఇప్పటివరకు 85 వేల ఇళ్లను లబ్ధిదారులకు నిర్మించింది. ఎఫ్ సి ఆర్ ఏ అనుమతి ఉండడం వల్లే విదేశీ నిధులతో పెద్ద ఎత్తున ఇల్లు, టాయిలెట్స్ నిర్మాణం కూడా చేపట్టింది. దాదాపు 55,000 టాయిలెట్స్ ను నిర్మించి మహిళలకు అందగా నిలిచింది. ఇదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లో సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు ఆర్డిటి ప్రత్యేకంగా 1665 కమ్యూనిటీ సెంటర్స్ ను నిర్మించింది. విద్యారంగంలో కూడా స్పందించి 159 పాఠశాలలో 894 తరగతి గదులను ఆర్డిటి నిర్మించి పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను పెంపొందించేందుకు కృషి చేసింది.. వర్షపు నీటిని వడిచిపట్టేందుకు, భూగర్భ జలం పెరిగేందుకు కోట్లాది రూపాయల వెచ్చించి దాదాపు 5136 చెక్ డాములు, ఫారం పాండ్స్, ఇతర నిర్మాణాలను చేపట్టిం ది. పండ్ల తోటలను పెంపొందించేందుకు 36, 95 7 హెక్టార్లకు

గాను 35,479 రైతులకు 1.09 కోట్ల పండ్ల మొక్కలను ఆర్టీసీ సంస్థ అందజేసి రైతులకు అండగా నిలబడింది. దాదాపు 755 కిలోమీటర్ల దూరం రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటి వాటి పరిరక్షణ విషయంలో కూడా ఎంతో నిధులను ఆర్డిటి వెచ్చించింది. అదేవిధంగా విద్యా రంగంలో మూడు రెసిడెన్షియల్ ప్రైమరీ స్కూల్స్, రెండు హై స్కూల్స్ ను ఆర్ డి టి ప్రత్యేకంగా నిర్వహిస్తూ నిరుపేద వికలాంగులు, మానసిక వికలాంగుల విద్యార్థులకు ఎంతో కష్టంతో నిర్వహిస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ప్రశంసలు అందుకుంటుంది. వికలాంగ, మానసిక విద్యార్థులకు వివిధ రంగాల్లో ఉద్యోగ అవకాశాల కోసం శిక్షణ కార్యక్రమాలు కూడా నిర్వహిస్తోంది. ఇంకా విద్యారంగంలో అనేక కార్యక్రమాలు చేస్తూనే ఉంది. ఎఫ్ సి ఆర్ ఏ అనుమతులు ఇన్నాళ్లు ఉండటంవల్ల విదేశాల నుంచి వచ్చే నిధులతో నిధులతో వైద్య రంగంలో కూడా ఆర్డిటి సేవలు అందిస్తోంది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో బత్తలపల్లి, కళ్యాణ్ దుర్గం తదితర ప్రాంతాల్లో ఆస్పత్రులు నిర్వహిస్తూ మంచి వైద్య సేవలను అందిస్తోంది. కరోనా సమయంలో బత్తలపల్లి ఆసుపత్రి సిబ్బంది, డాక్టర్లు చేసిన సేవలు రాయలసీమ జిల్లాలో ఏక్కడ లేనివిధంగా చేసి వేలాది మంది రోగుల అభిమానాన్ని సంపాదించుకున్నారు. ఆర్ డి టి ఆసుపత్రిలో ఏడాదికి 8.5 లక్షల ఔట్ పేషెంట్లు, 60 వేల ఇన్ పేషెంట్లు వస్తుంటారు. 15 వేల డెలివరీసు, 15 వేల సర్జరీలు జరుగుతుంటాయి. ఇదేవిధంగా హెచ్ఐవి, తలసీమియా , తదితర పేషెంట్లకు ఆర్డిటి ఆసుపత్రిలో వైద్య సేవలు అపారం. ఈ విధంగా అన్ని వర్గాల వారికి ఆర్డిటి సేవలందిస్తూనే ఉంది.. క్రీడలకు సంబంధించి రాష్ట్రంలోనే ఎక్కడ లేని విధంగా గ్రామీణ క్రీడాకారులకు శిక్షణ ఇచ్చి రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయి పోటీలకు ఆర్ డి టి సిద్ధం చేస్తుంది. ముఖ్యంగా క్రికెట్, హాకీ, కబడ్డీ, జూడో, టెన్నిస్, ఫుట్ బాల్ లో అనంతపురం ఆర్ డి టీ స్టేడియం ప్రాంగణంలో నిష్ణాతులైన శిక్షకులతో శిక్షణ ఇచ్చి మంచి క్రీడాకారులను తయారుచేస్తోంది. క్రీడాకారుల ఎంపికలో ప్రావీణ్యత గల వారికి పెద్దపీట వేస్తారు. ఫుట్ బాల్, క్రికెట్ తదితర ఆటల్లో విదేశాలకు చెందిన క్రీడాకారులతో కూడా శిక్షణ ఇప్పిస్తుంటారు. అనంతపురం శివారులో నిర్మించిన ఆర్డిటి క్రికెట్ స్టేడియం అంతర్జాతీయ పోటీలకు తగ్గట్టు నిర్మించారు. ఈ విధంగా ఆర్డిటీ సంస్థ ఇతర రంగాల్లో కాక క్రీడల్లో కూడా తనదైన శైలిలో సేవలందిస్తోంది.. ఈ నేపథ్యంలో ఆర్డిటి సంస్థ భవిష్యత్తులో కూడా దశాబ్దాలుగా కరువులను ఎదుర్కొంటూ వెనుకబడిన ఉమ్మడి అనంతపురం జిల్లాలో, ఇతర జిల్లాల్లో సేవలు అందించేందుకు, అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగేందుకు ఎఫ్ సి ఆర్ ఏ లైసెన్స్ అనుమతులను కేంద్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు తగిన రీతి లో స్పందిస్తారని ఆశిద్దాం.

జడ్పి ఉద్యోగుల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్నాం

- జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ



పదోన్నతుల ఉత్తర్వులు అందిస్తున్న జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

అనంతపురం సిటీ, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

ఎంపిడిఓలుగా ఐదు మందికి పదోన్నతులు కల్పిస్తు ఉత్తర్వులు జారీ జిల్లా పరిషత్ పరిధిలో పని చేస్తున్న ఉద్యోగుల సంక్షేమమే లక్ష్యంగా తమ పాలక వర్గం కృషి చేస్తోందని జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ పేర్కొన్నారు. జిల్లా పరిషత్ పరిధిలో పని చేస్తున్న ఇద్దరు ఏఓలు, ముగ్గురు విస్తరణ అధికారులకు ఎంపిడిఓలుగా పదోన్నతులు కల్పిస్తూ జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ చేతులు మీదుగా శనివారం ఉత్తర్వులను అందించారు. జడ్పి చైర్మన్ ఛాంబర్‌లో జయరాములుకు గుమ్మగట్ట, శ్రీనివాసులుకు అమడగూరు, ఆనంద్‌బాబుకు రొద్దం, శకుంతలకు ముదిగుబ్బ, కమలాబాయికి గోరంట్ల, ఎంపిడిఓలుగా పదోన్నతులు కల్పిస్తూ జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ ఉత్తర్వులను అందించారు. ఈ సందర్భంగా జడ్పి చైర్మన్ మాట్లాడుతూ.. పదోన్నతి పొందిన ఉద్యోగులు పంచాయితీ రాజ్ వ్యవస్థకు మంచి పేరు తీసుకొచ్చేలా బాధ్యతా యుతంగా పని చేయాలని సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా పని చేయాలన్నారు. కార్యక్రమంలో జడ్పి సిఇఓ శివశంకర్, డిప్యూటీ సీఈఓ వెంకట సుబ్బయ్య, ఏఓ విజయభాస్కర్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ లెక్కల శ్రీనివాసులతోపాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

45 రోజుల్లో మార్గదర్శులను, బంగారు కుటుంబాలను గుర్తించండి

జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్

వేదికపై మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఎ. శ్యాం ప్రసాద్

శ్రీ సత్యసాయి జిల్లా, సెప్టెంబరు 20, ప్రభాత వార్త ప్రతినిధి

45 రోజులలో ఖచ్చితంగా బంగారు కుటుంబాలను, మార్గదర్శులను ను గుర్తించాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక సాయి ఆరామం ఫంక్షన్ హాలు నందు స్వర్ణాంధ్ర,2047 అమలుపై గ్రామ సచివాలయం, వార్డు సచివాలయం సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ, పి4 బంగారు కుటుంబాలు, మార్గదర్శి కార్యక్రమం ను ఎంతో గొప్ప ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టడం జరిగిందని అన్నారు. సమాజంలో ఆర్థిక అసమానతలు, గ్రామానికి సేవలు అందించడానికి, సమాజానికి మంచి చేయడానికి ఈ మార్గదర్శి బంగారు కుటుంబాలు పి4 కార్యక్రమం మంచి వేదికగా ఉపయోగపడుతుందని అన్నారు. సమాజానికి ఏదో ఒక విధంగా సహాయపడాలని మనసు కలగాలని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అలాంటి వారికి " బ్రెయిన్ చైల్డ్" గా అభివర్ణించడం జరిగిందన్నారు. గ్రామ సచివాలయం వార్డు సచివాలయం ఉద్యోగులు ఈ కార్యక్రమానికి మూల స్తంభాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రస్థాయి అధికారులు సందీప్, రాజశేఖర్, సిపిఓ విజయ్ కుమార్, జిల్లా గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది, మాస్టర్ ట్రైనర్స్, తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ అయినా... విధుల్లోనే...!

- గత నెలలో రిటైర్డ్ అయిన బీసీ కార్పొరేషన్ ఈడీ
- ఈడీని రిలీవ్ చేయాలని కలెక్టర్ కు ఆదేశాలు ఇచ్చిన ఎండి
- అయినా కూడా నేటికీ కొనసాగుతున్న ఈడీ సుబ్రహ్మణ్యం

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

ఆ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ను రిలీవ్ చేయాలని మేనేజింగ్ డైరెక్టర్ జిల్లా కలెక్టర్ కు ఉత్తర్వులు జారీ చేశారు. కానీ ఆ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గత నెల ఆగస్టులో రిటైర్డ్ అయినప్పటికీ నేటికీ విధుల్లో కొనసాగుతుండడం గమనార్హం. ఉమ్మడి అనంతపురం జిల్లా బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గా సుబ్రహ్మణ్యం పనిచేస్తున్నారు. ఆయన గత నెల ఆగస్టు లో పదవీ విరమణ పొందారు. అందువలన ఆయన్ను రిలీవ్ చేసి మరొకరికి బాధ్యతలు అప్పగించాలని జూన్ లో మేనేజింగ్ డైరెక్టర్ మల్లికార్జున జిల్లా కలెక్టర్ కు ఉత్తర్వులు జారీ చేశారు. కానీ ఆ ఉత్తర్వులు ఆధారంగా తనను కొనసాగించాలని కోర్టును ఆశ్రయించడం జరిగింది. కోర్టు కూడా ఈడీని కొనసాగించాలని ఉత్తర్వులు జారీ చేసింది. తనను కొనసాగించాలని ఈడీ అర్జీ తో పాటు కోర్టు ఉత్తర్వుల ను రాష్ట్ర ఉన్నతాధికారులకు అందజేయడం జరిగింది. అయితే కోర్టు ఉత్తర్వులను ఉన్నతాధికారులు పరిగణలోకి తీసుకోలేదని తెలిసింది. ఈడీ ను రిలీవ్ చేయాలని మరొకసారి కూడా మేనేజింగ్ డైరెక్టర్ జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు ఇచ్చారు. దీంతో గత జిల్లా కలెక్టర్ ఈడీ రిలీవింగ్ కు ఫైల్ పంపించాలని బీసీ వెల్ఫేర్ డీడీ కుష్బూ కొఠారి ను ఆదేశించారు. దీంతో డీడీ జిల్లా కలెక్టర్ కు ఫైలు పంపించడం జరిగింది. అయితే గత కలెక్టర్ బదిలీ కావడం, కొత్త కలెక్టర్ రావడం వలన ఈడీ

శనివారం విధులకు హాజరైన ఈడీ సుబ్రహ్మణ్యం

రిలీవింగ్ ఫైలు పై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని తెలిసింది. దీంతో ఈడీ తనకు కోర్టు ఉత్తర్వులు ఉన్నాయని, జిల్లా కలెక్టర్ కూడా రిలీవ్ చేయలేదని ఈడీ గత 20 రోజులుగా విధుల్లో కొనసాగుతూనే ఉన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలు, ప్రతి సోమవారం జరిగే పీజీఆర్ఎస్ లకు హాజరవుతున్నారు. ప్రభుత్వ నిబంధనలు పాటించాల్సిన ఈడీ రిలీవ్ కాకుండా కొనసాగుతుండటంపై పలు శాఖల అధికారులు చర్చించుకుంటున్నారు. అయితే దీనిపైన జిల్లా కలెక్టర్ ఏలాంటి నిర్ణయం తీసుకుంటారన్నది వేచి చూడాల్సిందే. రిలీవ్ చేస్తే రిలీవ్ అవుతాను: బీసీ కార్పొరేషన్ ఈడీ సుబ్రహ్మణ్యం తాను గత నెల ఆగస్టులో పదవీ విరమణ పొందాలి. అయితే ప్రభుత్వము ఇతర శాఖల ఉద్యోగులకు రెండేళ్లు సర్వీస్ పొడిగించింది. ఆ రెండేళ్ల సర్వీసు తనకు కూడా వర్తింపచేయాలని నేను గత నెల ఆగస్టు లో పొందాల్సిన నేపథ్యంలో ఆ సమయంలో రిలీవ్ చేయాలని జూన్ లోనే ఎండి కలెక్టర్ కు ఆదేశాలు ఇస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. ఆ ఉత్తర్వులు ఆధారంగా నేను తనకు కూడా రెండేళ్ల సర్వీసు వర్తింపు చేయాలని కోరుతూ కోర్టు ను ఆశ్రయించాను. కోర్టు కూడా నాకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. ఇదే ఉత్తర్వులను రాష్ట్ర ఉన్నతాధికారులను కలిసి ఇవ్వడం జరిగింది. నేను కలిసిన తర్వాత ఎండి పాత తేదీతో ఉత్తర్వులు తయారు చేసి నన్ను రిలీవ్ చేయాలని సెప్టెంబర్ రెండో తేదీ జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు ఇచ్చారు. మరల నేను ఎండిని కలిస్తే సరిగ్గా స్పందించలేదు. జిల్లా కలెక్టర్ బీసీ వెల్ఫేర్ డీడీ ను పిలిపించి తనను రిలీవ్ చేయడానికి ఫైల్ పెట్టమని చెప్పడం జరిగింది. ఫైలు కూడా పంపించడం జరిగింది. కానీ ఇంతవరకు కలెక్టర్ నుండి ఫైలు రాలేదు. కలెక్టర్ రిలీవ్ చేస్తే రిలీవ్ అవుతాను. ఆ రిలీవ్ ఉత్తర్వులు ఆధారంగా మరొకసారి కూడా కోర్టును ఆశ్రయిస్తాను.

ఈడీ ని రిలీవ్ చేయడానికి ఫైలు పంపించాము : బీసీ వెల్ఫేర్ డీడీ కుష్బూ కొఠారి

గత నెల ఆగస్టులో పదవీ విరమణ పొందాల్సిన బీసీ కార్పొరేషన్ ఈడీ సుబ్రహ్మణ్యం ను రిలీవ్ చేయాలని ఎండి నుండి ఆదేశాలు వచ్చాయి. ఇదే విషయంపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈడీ ను రిలీవ్ చేయడానికి జిల్లా కలెక్టర్ కు ఫైలు పంపించడం జరిగింది.

డెంగ్యూ శాంపిల్స్ మైక్రో బయాలజీ ల్యాబ్ కు పంపాలి

ప్రైవేట్ ఆస్పత్రులను ఆదేశించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈబి దేవి

మలేరియా అధికారులతో సమావేశమై మాట్లాడుతున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి

అనంతపురం వైద్యం సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

జిల్లాలోని ప్రైవేట్ ఆస్పత్రులలో ఉన్న ల్యాబ్ లలో సేకరించే డెంగ్యూ శాంపిల్స్ జిల్లా కేంద్రంలోని మలేరియా కార్యాలయంలోని మైక్రోబయాలజీ ల్యాబ్ కు పంపాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ప్రైవేట్ ఆస్పత్రుల ప్రతినిధుకు ఆదేశించారు. శనివారంశజిల్లా మలేరియా అధికారి ఓబులు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశం లో ఆమె పాల్గొని మాట్లాడుతూ ప్రైవేటు ఆసుపత్రుల నిర్వాహకులు తమ ఆసుపత్రులలో జ్వరంతో చేరిన రోగుల నుండి అనుమానిత డెంగీ కేసుల సీరం శాంపిల్స్ సేకరించి డెంగు నిర్ధారణ కొరకు ఎలిసా పరీక్ష చేయుటకు అనంతపురం వైద్య కళాశాలలోని మైక్రో బయాలజీ లేబరేటరీ కి తప్పక పంపించాలని చెపుతూ నగరంలోని అన్ని ల్యాబ్ ల టెక్నీషియన్లతో ఒక గ్రూపును తయారు చేసి సబ్ యూనిట్ అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు అదేవిధంగా గుత్తి గుంతకల్ మరియు తాడిపత్రి ఆసుపత్రుల లో మ్యాక్ ఎలిసా పరీక్షలు జరిగేటట్లు చూడాలని జిల్లా మలేరియా అధికారి మరియు సబ్ యూనిట్ అధికారులకు సూచించారు. జ్వర శాంపుల్స్ పంపని ప్రైవేటు ఆసుపత్రుల పై, ల్యాబ్ ల పై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం మలేరియా అధికారి ఓబులు మాట్లాడుతూ గసబ్ యూనిట్ అధికారులంద రూ ఆశ, ఏఎన్ఎం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సూపర్వైజర్లు మరియు వైద్యాధికారులతో సమన్వయం చేసుకుంటూ డెంగ్యూ మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా జ్వరాలను అరికట్టడానికి గ్రామ సచివాలయ , వార్డు సచివాలయ సిబ్బందితో కలిసి తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లాలో తరచు డెంగీ కేసులు నమోదవుతుండడంతో ఆందోళనకర పరిస్థితి నెలకొందని కావున ఇప్పటినుండి అయినా జాగ్రత్త వహించి క్షేత్రస్థాయిలో పర్యటించి ఆంటీ లార్వా మరియు దోమల నియంత్రణకు స్ప్రేయింగ్ , ఫాగింగ్ చర్యలు చేపట్టాలని అదేవిధంగా జ్వరం బాధితులను ప్రభుత్వ ఆసుపత్రులకు పంపి సత్వరమే అవసరమైన చికిత్స తీసుకునేటట్లు చూడాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆరోగ్య విస్తరణ అధికారి గిరిధర్ రెడ్డి, అనంతపురం,గుత్తి,తాడిపత్రి, కళ్యాణదుర్గం,రాయదుర్గం సబ్ యూనిట్ అధికారులు, సూపర్వైజర్లు రమేష్ శ్రీధర్ మూర్తి,మధు పాల్గొన్నారు.

ఎరగుడి గ్రామంలో ఘనంగా గిరినాథస్వామికి పూజా కార్యక్రమాలు

గిరినాథస్వామికి పూనకం వచ్చిన భక్తుడు జలదితీసుకెళ్తున్న దృశ్యం

బెలుగుప్ప, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

మండల పరిదిలో ఎరగుడి గ్రామంలో శనివారం ఘనంగా గిరినాథస్వామి ఆలయంలో గ్రామ పెద్దలు, భక్తులు పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. ఉత్తర కార్తిలో జరిగే గిరినాథస్వామి భక్తుడు గ్రామ శివారులో పెద్ద వంకలో గంగపూజలు నిర్వహించి కలశంతో ఆలయానికి చేరుకుని ఖరీఫ్ సీజన్‌లో పంటలు కందులు, శనిగలు, ధనియాలు, జొన్నలు పండుతాయని రైతులకు తెలియజేశారు. వచ్చిన భక్తాదులందరికీ స్వామివారికి భక్తి శ్రద్దలతో మొక్కులు తీర్చుకుని కొంత మందికి సంతాన ప్రాప్తిరస్తు అని దీవించారు. రాత్రిలో ఆలయంలో అన్నప్రసాదంతోపాటు, భజన కార్యక్రమం నిర్వహిస్తామని ఆలయ, కమిటీ సభ్యులు తెలిపారు.

నర్సాపురం, తగ్గపర్తి గ్రామాలలో మొక్కలు నాటిన అధికారులు

బెలుగుప్ప, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త



మొక్కలు నాటుతున్న మండల అధికారులు

బెలుగుప్ప మండల పరిధిలో నర్సాపురం, తగ్గపర్తి గ్రామాల్లో శనివారం స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా నేర్సాపురం స్కూల్ ఆవరణంలో మండల పరిషత్ అధికారి లక్ష్మినారాయణ, తెలుగుదేశం మండల కన్వీనర్ ప్రసాద్ విద్యార్థులచే మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. స్కూల్ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అందులో భాగంగా తగ్గపర్తి గ్రామంలో గ్రామ సచివాలయంలో మాజీ సింగిల్ విండో ప్రెసిడెంట్ వెంకటనాయుడు, సర్పంచు మౌనిక ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం రైతులు ప్రజలచే నాటించారు. ఈ మొక్కలను కాపాడే బాధ్యత అందరిదీ అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సెక్రెటరీ వర్లశంకర్, ప్రభుత్వ అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గంలో ప్లాస్టిక్ నిషేధం

స్వర్ణ ఆంధ్రస్వచ్ఛ ఆంధ్ర ర్యాలీ

కళ్యాణదుర్గం మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్

కళ్యాణదుర్గం, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త :

కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలో ప్లాస్టిక్ ను నిషేధించినట్లు మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్ తెలిపారు. స్వర్ణ ఆంధ్రస్వచ్ఛ పట్టణములో బళ్లారి మిట్ట నుండి ప్రధాన కూడలి టి సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ వాడకంపై పట్టణ ప్రజలకు అవగాహన కల్పించారు. ఇప్పటికే వ్యాపార దుకాణాలకు హోటళ్లకు ప్లాస్టిక్ నిషేధం పై ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలలో కూడా ప్లాస్టిక్ ను నిషేధిస్తున్నట్లు తెలిపారు.. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతినెల మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రాణవాయువును అందించే చెట్లను నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వసంత బాబు డి.ఎస్.పి రవిబాబు మున్సిపాలిటీ డి ఈ శ్రీకాంత్ బాబు,, మున్సిపల్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం

కంబదూరు, సెప్టెంబర్ 20

ప్రభాతవార్త

మొక్కలు నాటుతున్న తహశీల్దార్ బాలకిషన్

మండలంలోని ములకనూరు అంగన్వాడి కేంద్రం పరిధిలో శనివారం సిడిపిఓ పద్మావతి ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల తహశీల్దార్ బాలకిషన్ హాజరై అంగన్వాడి కేంద్రం ఆవరణంలో మొక్కలు నాటారు. వారు మాట్లాడుతూ ప్రతి

పోషణ మాసోత్సవాలు నిర్వహిస్తున్న దృశ్యం

ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని ఐసీడిఎస్ కార్యాలయంలో మాసోత్సవాల్లో భాగంగా చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీరాములు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రాజు, సూపర్వైజర్లు ఓబులమ్మ ,పద్మజ, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు, బిపిసి ముత్యాలురెడ్డి తదితర ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

కంబదూరు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త

కంబదూరు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా తరలిస్తున్న కర్ణాటక మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ సునీల్ కుమార్ శనివారం మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంబదూరు, పర్లచెడు గ్రామాలకు చెందిన ఇద్దరు వ్యక్తులు కర్ణాటక మద్యం తరలిస్తుండగా దాడులు నిర్వహించి వారి వద్ద నుంచి 47 టెట్రా ప్యాకెట్లను స్వాధీన పరుచుకుని అరెస్ట్ చేశామన్నారు. ఈ దాడుల్లో ఎన్ఫోర్స్మెంట్ సబ్ ఇన్స్పెక్టర్ ఎస్ఐ నరేష్, డిటిఎఫ్ ఎస్ఐ రాజేంద్రప్రసాద్, కంబదూరు స్టేషన్ ఎస్ఐ బాలక్రిష్ణ సిబ్బంది పాల్గొన్నారు.

పట్టుకున్న కర్ణాటక మద్యాన్ని మీడియాకు చూపుతున్న ఎక్సైజ్ పోలీసులు

గ్యాస్ సబ్సిడీ కోసం ఈకేవైసి చేయించుకోండి

హిందూపురం టౌన్ సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

మనోజ్ ఇండెన్ సర్వీస్ గ్యాస్ ఏజెన్సీ వినియోగదారులు గ్యాస్ సబ్సిడీ కోసం ఈ కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని మనోజ్ ఇండెన్ సర్వీస్ యజమాని మనోజ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులందరూ ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి సురక్ష హోస్ పైపు కచ్చితంగా మార్చాలని దీనివల్ల గ్యాస్ ప్రమాదాలు నివారించవచ్చు అని సూచించారు. ఏళ్ల తరబడి వాడుతున్న పైపుకు పగుళ్లు వచ్చి అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని దీనిని నివారించేందుకు సరైన సమయంలో పైపులు మార్చుకోవాలని సూచించారు.

పరిశుభ్రతకు ప్రాధాన్యత

చెత్త శుభ్రం చేస్తున్న మున్సిపల్ చైర్మన్, రమేష్ రెడ్డి

హిందూపురం టౌన్ సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

హిందూపురం మున్సిపాలిటీలో ప్రతి ఒక్కరు పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని హిందూపురం మున్సిపల్ చైర్మన్ డి,ఇ రమేష్ కుమార్, సెంట్రల్ సీడ్స్ డైరెక్టర్ రమేష్ రెడ్డి అన్నారు. శనివారం బిజెపి పట్టణ అధ్యక్షురాలు అంజలి రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా కార్యక్రమంలో భాగంగా హిందూపురం మున్సిపాలిటీ పదకొండవ వార్డులో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు వార్డులో రోడ్లు శుభ్రం చేసి మొక్కలను నాటారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్, రమేష్ రెడ్డిలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మొక్కలు నాటాలని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో ఎన్డీఏ ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పడి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నాయకత్వంలో నియోజకవర్గం రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో హిందూపురం మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రవితేజ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ సభ్యులు ఎంజీఎం మైదానంలో బెంచీల ఏర్పాటు

హిందూపురం సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

పట్టణంలోని మున్సిపల్ మహాత్మా గాంధీ క్రీడా మైదానంలో శనివారం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పాదచారుల సౌకర్యార్థం మైదానంలో బెంచీలు ఏర్పాటు చేశారు. దాతలు నారాయణ, శివయ్య, అరుణ్, శ్రీనివాస్, సుమంత్ సహకారంతో బెంచీలు ఏర్పాటు చేసినట్లు రోటరీ క్లబ్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూపురం డి.ఎస్.పి మహేష్, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, మున్సిపల్ చైర్మన్ డి,ఇ రమేష్ కుమార్ రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ కళ్యాణ్, కార్యదర్శి శ్రీధర్ గౌడ్, ట్రెజరర్ విజయ్, రోటరీ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

భైరవానితిప్ప, గుండిగానిపల్లి గ్రామాలలో స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం

బ్రహ్మ సముద్రం సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

రోగులను పరీక్షిస్తున్న దృశ్యం

ఈనెల 17వ తారీకు నుండి మండలంలో ప్రారంభమైన స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం శనివారం భైరవాని తిప్ప గుండిగానిపల్లి గ్రామాలలో వైద్యాధికారి డాక్టర్ అఫ్ తాబ్ ఆధ్వర్యంలో జరిగింది. అసంక్రమిత వ్యాధుల కోసం మహిళలకు పరీక్షలు చేశారు. ఈకార్యక్రమంలో భాగంగా జరిగిన మెడికల్‌క్యాంపులో రక్తపోటు,మధుమేహం, నోటిక్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ కాన్సర్, వయోవృద్ధులకు ఆరోగ్య పరీక్షలు చేశారు. దీర్ఘకాలిక అనారోగ్య పరిస్థితుల్లో బాధపడుతున్న వారికి మందులు పంపిణీ చేశారు అదేవిధంగా గర్భవతులకు పరీక్షలు నిర్వహించి చిన్నారులకు వ్యాధినిరోధక టీకాలు వేశారు ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాణి ఎస్తేర్, ఏఎన్ఎంలు శశికళ, మహాలక్ష్మి, సన్న లింగమ్మ, సువర్ణమ్మ ఎంఎల్ హెచ్‌పీలు ద్రాక్షాయణి, ఉపేంద్ర, మృదుల ఆశా కార్యకర్తలు హనుమక్క పద్మక్క నాగలక్ష్మి శిల్ప మరియమ్మ మాలాశ్రీ హనుమక్క పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సౌత్ జోన్ అథ్లెటిక్స్ పోటీలకు బ్రహ్మసముద్రం విద్యార్థులు ఎంపిక

బ్రహ్మ సముద్రం సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు దృశ్యం

జిల్లా స్థాయిలో శుక్రవారం జరిగిన సౌత్ జోన్ అథ్లెటిక్స్ పోటీలలో యు 18 విభాగంలో జి. శకుంతల 100 మీ మొదటి స్థానం అలాగే లాంగ్ జంప్ లో 4.29 మీ దూకి మొదటి స్థానం సాధించడం జరిగింది ఇదే పాఠశాల విద్యార్థి కే .అరవింద్ యు18 విభాగంలో లాంగ్ జంప్ లో 5.35 మీ దూకి రెండో స్థానంలో నిలచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులుఈ రాష్ట్ర స్థాయి పోటీలు ఈ నెల 27 న ఏలూరులో నిర్వహించేదదరని చంద్రమోళి గారు పిఈటి ఇబ్రహీం తెలియజేశారు కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసులు, విజయలక్ష్మి, వేదావతి, చిట్టి, గంగా విద్యార్థిని విద్యార్థులు అభినందించారు.

సమస్యలపై పోరాడే నాయకులపై దాడులు తగవు -సిపిఎం నాయకులు

చిలమత్తూరు, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

చిలమత్తూరు డ్వాక్రా మహిళలకు సంబంధించిన 8 లక్షల రూపాయల అంశంపై సిపిఎం నాయకులను ప్రశ్నించడానికి వెళ్లిన వారిపై దాడి జరగడం ప్రజాస్వామ్య విలువలకు వ్యతిరేకమని సిపిఎం మండల కార్యదర్శి బి.వెంకటేష్ పేర్కొన్నారు. ఈ మేరకు సిపిఎం ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ముందు ఈఎస్ వెంకటేష్ పై దాడికి నిరసనగా నిరసన తెలియజేశారు. అనంతరం డిప్యూటి తహశీల్దార్ జగన్నాథ్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా బి.వెంకటేష్ మాట్లాడుతూ "ప్రజల సమస్యలపై పోరాడే నేతలపై దాడి అంటే ప్రజల గొంతుకను మూయించడమే" అని వారు విమర్శించారు. బాధ్యులైన సిసి రవీంద్ర, బుక్లెట్ నాగరాజులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సదాశివరెడ్డి, అశ్వర్థరెడ్డి, సమీవుల్లా, తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

ఈవీఎంల గోడౌన్ తనిఖీ చేసిన కలెక్టర్

ఈవీఎంల గోడౌన్లను పరిశీలిస్తున్న కలెక్టర్

ధర్మవరం, సెప్టెంబరు 20 (ప్రభాతవార్త)

ధర్మవరం మార్కెట్యార్డ్లో ఉన్న ఈవీఎం ల గోడౌన్లను గుర్తింపు పొందిన రాజకీయపార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ శనివారం పరిశీలించారు. ఎన్నికల కమీషన్ ఆదేశాలు,మార్గదర్శకాల ప్రకారం నెలవారి తనిఖీల్లో భాగంగా ఈవీఎలను భద్రపరచిన గోడౌన్ల భద్రతకు తీసుకుంటున్న జాగ్రత్తలను సమీక్షించారు. గోడౌన్ వద్ద సీసీకెమరా వ్యవస్థ, ఫైర్సేఫ్ట్, 24గంటల భద్రతా ఏర్పాట్లను కలెక్టర్ స్వయంగా పరిశీలించి సంబంధిత అధికారులకు కొన్ని సూచనలు చేశారు. ఈవీఎంల భద్రతలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, । భద్రతా నిబందనలపై అధికారులు కఠినంగా వ్యవహరించాలని ఆయన ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మహేశ్, ఇన్చార్జ్ తహసీల్దార్ ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

కుందుర్పి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ టిడిపి నాయకులు

మండలంలోని జంబుగుంపల గ్రామంలో శనివారం టిడిపి నాయకులు లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. పలువురు నాయకులు మాట్లాడుతూ రేషన్ పంపిణీలో అవినీతి, అక్రమాలను అరికట్టేందుకే సీఎం చంద్రబాబు స్మార్ట్ రేషన్ కార్డులను తీసుకొచ్చారని తెలియజేశారు. క్యూర్ కోడ్ ద్వారా బియ్యం, ఇతర సరుకుల పంపిణీ పిలుపు తరం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెట్టి హనుమంతరాయుడు , డీలర్ చంద్రాయప్ప, ఎస్ఎంసి చైర్మన్ బొమ్మలింగప్ప, టిడిపి సీనియర్ నాయకులు జిల్లాన్ భాష, ఫీల్డ్ అసిస్టెంట్ రవికుమార్, మోహన్ బాలరాజు , మల్లి, పోలింగ్ బూత్ కన్వీనర్ విజయ్ కుమార్ ,సికిందర్, సునీల్ కుమార్ ,తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండ కోర్టు ఆవరణంలో 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమం

- వన మహోత్సవంలో మొక్కలు నాటిన మేజిస్ట్రేట్ డి.దుర్గాకళ్యాణి

ఉరవకొండ, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

కోర్టు ఆవరణంలో మొక్కలు నాటుతున్న మేజిస్ట్రేట్ డి.దుర్గాకళ్యాణి

ఉరవకొండ పట్టణంలోని మున్సీఫ్ మేజిస్ట్రేట్ కోర్టులో శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం హైకోర్టు ఆదేశాల మేరకు జరిగింది. ఈ సందర్భంగా మేజిస్ట్రేట్ డి.దుర్గా కళ్యాణి వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా కోర్టు ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మేజిస్ట్రేట్ డి.దుర్గాకళ్యాణి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటి అవి పెరిగి పెద్దవయ్యేలా సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బార్ కౌన్సిల్ సభ్యులు, ఫారెస్టు సిబ్బంది, కోర్టు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

బంధం వీడకూడదు..!

- అనాధలైనా చిన్నారులకు అండగా -జీతంలో రూ.10 వేలు ఆర్థిక సాయం -చిన్నారుల స్థితిని చూసి చలించిపోయిన ఎమ్మెల్యే బాలకృష్ణ పిఎ వీరయ్య -విద్య, భోజనం, వసతి కల్పనపై ఎమ్మెల్యే బాలయ్య దృష్టికి

చిలమత్తూరు, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

ఎమ్మెల్యే బాలకృష్ణ కార్యాలయంలో చిన్నారులు

తల్లి మరణంతో అనాధలైనా చిన్నారులు గౌతం, పండుల దీన స్థితి చూసి హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ పి.ఎ వీరయ్య చలించిపోయారు. తల్లి చనిపోయిన తర్వాత అనాధలైనా తామంతా ఉన్నామని భరోసా ఇస్తూ, దేవుడు వారికిచ్చిన అన్న, చెల్లెల బంధం భవిష్యత్తులో కూడా కొనసాగేలా వారికి విద్య, భోజనం, వసతిపై దూరదృష్టి ఆలోచనతో మాట్లాడిన తీరు పి.ఎ.వీరయ్యలోని మానవతా దృక్పథంకు అద్దం పడుతోంది. శనివారం రాష్ట్ర వడ్డెర కార్పోరేషన్ డైరెక్టర్ శ్రీదేవి, అపధర్మ రక్షకుడిగా ఉన్న సతీష్ ఆ చిన్నారులను హిందూపురం ఎమ్మెల్యే కార్యాలయంలో ఉన్న వీరయ్య వద్దకు తీసుకెళ్లారు. స్పందించిన వీరయ్య తన వ్యక్తిగతంగా వచ్చే నెల జీతంలో చిన్నారులకు ప్రస్తుతం ఉపశమనానికి 10 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఎన్‌టిఆర్ ట్రస్టు లేదా మంగళగిరిలోని సత్యసాయి విద్య సంస్థలో వున్న వారితో కూడిన కో ఎడ్యుకేషన్‌కు సిఫారసు చేసి వారి అన్న, చెల్లెల బంధం శాశ్వతంగా ఉండేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇస్తూ, పార్టీ తరుపున ఎమ్మెల్యే బాలకృష్ణ ద్వారా చిన్నారుల సంరక్షణ కోసం ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళతానని, చిన్నారులతో మీరు అనాధలు కాదు మీకు మేమున్నాం అంటూ భరోసా కల్పించారు. చిన్నారుల వెంట మండల కన్వీనర్ శ్రీనివాసులు, మంజు, తదితరులు వున్నారు.

అవార్డు గ్రహీత అశోక్‌కు...కాంప్లెక్స్ పరిధి ఉపాధ్యాయులు సత్కారం

-పాలసముద్రం ప్రభుత్వ హైస్కూల్లో సన్మానించిన వైనం

గోరంట్ల, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

అవార్డు గ్రహీతను సన్మానిస్తున్న కాంప్లెక్స్ పరిధి ఉపాధ్యక్షులు

పాలసముద్రం కాంప్లెక్స్ చైర్మన్ ఆధ్వర్యంలో అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత నీలం అశోక్‌ను కాంప్లెక్స్ సమావేశం అనంతరం శనివారం ఘనంగా సన్మానించారు. కాంప్లెక్స్ చైర్మన్ రామాంజులు మాట్లాడుతూ అవార్డు గ్రహీత విద్యారంగంలో చేసిన సేవలను కొనియాడారు. ఇలాంటి అవార్డులు మరెన్నో పొందాలని ఆకాంక్షించారు. అందరు ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసి ఇలా గుర్తింపు తెచ్చుకోవాలని తెలియచేశారు. అనంతరం కాంప్లెక్స్ చైర్మన్‌నుూడా ఉపాధ్యాయులందరూ సన్మానించారు. ఈ కార్యక్రమానికి ప్రైమరీ పాఠశాలల ఉపాధ్యాయులు శేషాద్రి, నాగేంద్ర, సూర్యనారాయణరెడ్డి, శ్రీరామ్‌నాయక్, జయచంద్రనాయక్, సిరాజుద్దీన్, శివయ్య, లక్ష్మీపతిరెడ్డి, మంజూర్ , సోమిరెడ్డి, చౌడరెడ్డి, ఈశ్వర్ రెడ్డి, మిథున్, వెంకటరెడ్డి, సిపాయితుల్లా, వెంకటరమణ, విఠల్ ప్రకాష్, నాగలీల, సునంద, సంప్రీతి, రమణమ్మ, తేజస్విని, మహిత, శివలింగేశ్వరి, హై స్కూల్ ఉపాధ్యాయులు రాధా రమణ, సుధాకర్‌రెడ్డి, సలీం, రవీంద్ర, వేణుగోపాల్, మనోహరాచారి, గోపి, ఈశ్వరప్ప, ప్రమద, విజయలక్ష్మి, ఇంద్ర రమనీ, కాంతామని, సునీత, రేణుక, జరీనా సిఆర్‌పిలు శ్రీనివాసులు, నారాయణప్ప, తదితరులు పాల్గొన్నారు.

పచ్చదనాన్ని పెంపొందించండి

-పర్యావరణాన్ని పరిరక్షించండి

లేపాక్షి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

మొక్కలు నాటుతున్న దృశ్యం

నేటి ఆధునిక సమాజంలో పచ్చదనాన్ని పెంపొందించి పర్యావరణాన్ని పరిరక్షించాలని భూమాత ప్లానెట్ కేర్ ఫౌండేషన్ అధ్యక్షులు గురుప్రసాద్‌గాంధీ పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో చెట్లు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ సౌజన్యలక్ష్మి మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం తహశీల్దార్ మాట్లాడుతూ నేటి సమాజానికి చెట్లు పచ్చదనం ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. చెట్లను నరుకుతున్నారే గాని మొక్కలను నాటేవారు కరువయ్యారన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి సంరక్షించాలని ఆమె సూచించారు. ప్రతి విద్యార్థి పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటి పచ్చదాన్ని పెంపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అదేవిధంగా ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని పూర్తిగా వదలివేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భూమిపుత్ర ప్లానెట్ కేర్ ఫౌండేషన్ సింధుజ, ట్రెజరర్ మానేపల్లి ఆదిమూర్తి, ట్రస్తి మంజులామూర్తి, ప్రధానోపాధ్యాయులు మధుసూదన్, తదితరులు పాల్గొన్నారు.

లేపాక్షి అంగన్‌వాడిలో పౌష్టికాహార మాసోత్సవాలు

లేపాక్షి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

అవగాహన కల్పిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని అంగన్‌వాడి-2 కేంద్రంలో శనివారం గర్భవతులు, బాలింతలకు ప్రభుత్వం అందజేస్తున్న పౌష్టిక ఆహారాన్ని వారికి అందచేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడి కార్యకర్త సంపూర్ణమ్మ మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు ప్రభుత్వం అందజేస్తున్న పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవాలని అలాగే ప్రోటీన్లు, క్యాల్షియం విటమిన్లు ఉన్న ఆహార పదార్థాలు అలాగే ఆకుకూరలు కూరగాయలు పండ్లు ఎక్కువ తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు, బాలింతలు, గర్భవతులు పాల్గొన్నారు.

మొక్కల పెంపకంతోనే పర్యావరణ పరిరక్షణ

గుత్తి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

మార్కెట్ యార్డులో మొక్కలు నాటుతున్న దృశ్యం

జడ్జి మొక్కలు నాటుతున్న దృశ్యం

నేటి సమాజంలో జరుగుతున్న పర్యావరణ అసమతుల్యత వల్ల కాలుష్యం పెరిగిపోతోందని పర్యావరణాన్ని పరిరక్షించాలంటే ప్రతి ఒక్కరూ తన వంతు బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని, తద్వారా పర్యావరణాన్ని పరిరక్షించాలని మున్సిపల్ కమీషనర్ జబ్బార్ మియా, మార్కెట్ యార్డ్ చైర్మన్ జక్కలచెరువు ప్రతాప్‌లు పేర్కొన్నారు. శనివారం స్థానిక మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా వారు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మొక్కలు పెంచడం వల్ల కాలుష్య రహిత సమాజాన్ని ఏర్పాటు చేయగలమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రాంబాబు, మోడల్ స్కూల్ చైర్మన్ పవన్‌కుమార్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు చికెన్ శీనా, మున్సిపల్ సిబ్బంది, టిడిపినాయకులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా స్వచ్ఛతాహి సేవ 2025లో భాగంగా స్వభయ్ స్వచ్ఛత - సంస్కార స్వచ్ఛత కార్యక్రమంమేరకు స్థానిక కోర్టుప్రాంగణంలో ఎడిజె సాధుబాబు ఆధ్వర్యంలో సీనియర్ సివిల్‌జడ్జి కాశీనాథ చారి, గుత్తి తాడిపత్రి జెఎఫ్‌సిఎంలు మంజుల, అనిల్‌కుమార్‌నాయక్ మొక్కలునాటారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా వుంచుతూ, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు తమ నైతికబాధ్యతగా మొక్కలను నాటాలనిసూచించారు. ఈ కార్యక్రమంలో బార్‌ప్రెసిడెంట్ రత్నం, కోర్టుసిబ్బంది నరసింహారెడ్డి, గీత, వరలక్ష్మి, సాదిక్, ఏజిపి ఫక్రుబాష, న్యాయవాదులు కబీర్,రాంగోపాల్, శ్రీధర్, చంద్రకాంత్ రెడ్డి, సతీష్‌రెడ్డి, లక్ష్మినారాయణ, మహేష్, ఇస్మాయిల్, పరమేశ్వర్‌రెడ్డి, నూర్‌మహమ్మద్, సాలప్ప, ఓబులేసు, తదితరులు పాల్గొన్నారు.

22 నుండి దసరా శరన్నవరా

03ATP20_03ATP20.qxd 21-09-2025 AM 12:09 Page 1

ఎస్ఎస్బిఎన్‌లో స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా "గ్రీన్ ఏపి" పై అవగాహన

మొక్కలు నాటి నీటిని పోస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

స్థానిక ఎస్ఎస్బిఎన్ డిగ్రీ కళాశాలలో స్వర్ణ ఆంధ్రా-స్వచ్ఛ ఆంధ్ర 2025 కార్యక్రమాలలో భాగంగా ఈ సెప్టెంబర్ నెల మూడవ శనివారం రోజున "గ్రీన్ ఏపి" అన్న అంశంపై ఎస్ఎస్బిఎన్ తరుపున అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మొక్కల పెంపకం, అర్బన్ టెర్రస్ గార్డెని ంగ్, మిశ్రమ అంతర పంట పద్ధతులపై అవగాహన కార్యక్రమాలను నిర్వహి ంచారు. విద్యార్థులతో స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమ ంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.సి.సరిత, కెపి.వెంకటేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ పోగ్రామ్ ఆఫీసర్స్ డా.ఎం.బాబా ఫక్రుద్దీన్, భార్గవి, ఎం.జైను బేగం, ఎం.సురేంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

మినర్వా పాఠశాలలో దసరా వేడుకలు

దసరా ఉత్సవాలను నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

.స్థానిక అశోక్ నగర్‌లోని మినర్వా ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో నేడు ముందస్తు దసరా ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ భాస్కర్‌రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. దసరా పండుగ వై.శిష్యాన్ని అందులోని ఆధ్యాత్మిక, సాంస్కృతిక విలువలను వివరిస్తూ విద్యార్థుల జీవితంలో ధర్మం, సత్యం పాత్రను అనుసంధానిస్తూ చెప్పారు. ఈ ముందస్తు దసరా ఉత్సవాల్లో భాగంగా విద్యార్థులు చక్కని నాట్యప్రదర్శన, మహిషాసుర వధ అనే అద్భుతమైన దృశ్యకావ్యాన్ని ప్రదర్శించి ఆహూతుల ప్రశంసలు పొందారు. చివరగా విద్యార్థులకు మిఠాయిలు పంచి పెట్టడం ద్వారా కార్యక్రమం ముగించారు.

పచ్చదనంతోనే పల్లెసీమకు వెలుగు

- పర్యావరణ పరిరక్షణ భావితరాల భవిష్యత్తు కోసం మొక్కలను నాటండి - ఎంపిడిఓ తేజోష్ణ

.స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో అధికారులు కూటమి శ్రేణులతో ఎంపిడిఓ తేజోష్ణ.

.మొక్కను నాటుతున్న ఎంపిడిఓ తేజోష్ణ

పామిడి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

మొక్కలను పెంచటం కారణ ంగా పెరుగుతున్న వాతావరణ కాలుష్యాన్ని నివారించి పర్యా వరణాన్ని పరిరక్షించ వచ్చ ని తద్వార వర్షాలు కురుస్తూ పచ్చ దనం వెల్లువిరిసి పల్లెసీమలకు వెలుగు వస్తుందని ఎంపిడిఓ తేజోష్ణ పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో బాగంగా శనివారం మండలలోని గ్రామపంచాయతీల్లో పలుచోట్ల అధికారులు కూటమి నాయకులతో కలిసి ఎంపిడిఓ మొక్కలను నాటారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పచ్చని చెట్లతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని తెలిపారు. పెరుగుతున్న వాతావరణ కాలు ష్యాన్ని నివారించి పర్యావరణాన్ని పరిరక్షించాల్సి న బాద్యత మనందరిపై ఉంద న్నారు. మానవాళికి ప్రాణవాయువును అందించే మొక్కలు సకల జీవ కోటికి ప్రాణాదారం అన్నారు. పర్యావరణ పరిరక్షణ భావితరాల భవిష్యత్తు కోసం ప్రతిఒక్కరూ విరివిగా మొక్కలను నాటాలని పిలుపు నిచ్చారు. ఈక్యా క్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ అశ్వర్థమనాయుడు, ఏపిఓ ఆధినా రాయణమ్మ, టిడిపి నాయకులు కత్రిమల ప్రభాకర్‌చౌదరీ, బొల్లు శ్రీనివాసరెడ్డి, జింకల సంజీవకుమార్, గౌస్‌ఫీర, బొమ్మా మోహన్, కరూరు శివంకర్, రంగ స్వా మి, మారుతీప్రసాద్, శ్రీనివాసులు, శ్రీరాములు, అప్ప న్నగారి కుమార్, జనసేనపార్టీ అద్యక్షులు ధనుంజయ, బిజేపి అద్యక్ష కార్యదర్శులు అంజి నాయక్, కుమారస్వామి, లక్ష్మిదేవి, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామై ఖ్య సంఘాల సభ్యులు, ఉపాధిహామి పథకం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత

- బిజేపి అధ్యక్ష కార్యదర్శులు అంజినాయక్, కుమారస్వామి
- సేవా పక్వాడ్ కార్యక్రమంలో మొక్కలను నాటిన బిజేపి శ్రేణులు

.మొక్కలు నాటుతున్న బిజేపి నాయకులు.

పామిడి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

పర్యావరణాన్ని పరిరక్షించాల్సి న బాద్యత ప్రతిఒక్కరిది అని బిజేపి అద్యక్ష కార్యదర్శులు అంజినాయక్, కుమారస్వామి పేర్కొన్నారు. అక్టోబర్ 2వ తేది వరకూ బిజేపి నిర్వహిస్తున్న సేవా పక్వాడ్ కార్యక్రమంలో బాగంగా శనివారం గ్రామపంచాయతీ పరిదిలోని పి.కొండా పురంలో ఆపార్టీ ఇంచార్జ్ సునీల్ యాదవ్ ఆద్వర్యంలో మొక్కలను నాటారు. ఈసందర్భంగా వారు మాట్లాడు తూ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ అంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారాద్యం లోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి అన్నివిధాల సహకారం అందిస్తుండటం శుభపరిణామం అన్నారు. ఇంటికో బిడ్డ ఎంత అవసరమో ఇంటికో చెట్టు కూడా అంతే అవసరం అని.. మనిషి పుట్టుకకు సృష్టి ఎంత అవసరమో అదే మనిషి మనుగడకు, పరావరణానికి చెట్టు అంతే అవసరం అన్నారు. మొక్కల పెంపకం ద్వార వర్షాభావ పరిస్థితులను పెంపొందిస్తూ వాతావరణ కాలుష్యాన్ని నివారించవచ్చని తెలియజేస్తూ మొక్కలను నాటడం ఒక ఉద్యమంలా చేపట్టాల్సి న అవసరం ఎంతైనావుందన్నారు. ఈకార్యక్రమంలో బిజేపి ఉపాద్యక్షులు సుందరయ్య, పవన్‌కుమార్, సుధీర్, రామచంద్ర, మంజూ తదితరులు పాల్గొన్నారు.

డిసెంబర్ 13న గుంటూరులో బ్రాహ్మణ మెగా జాబ్ మేళా

అనంతపురం, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త బ్యూరో

ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు కోనూరు సతీష్ శర్మ అధ్యక్షతన డిసెంబర్ 13 తేదీన గుంటూరు లో బ్రాహ్మణ మెగా జాబ్ మేళా నిర్వహిస్తున ్నట్లు సమాఖ్య రాష్ట్ర అడ్వైజరీ కమిటీ డైరెక్టర్ ఏ.ఎల్.ఎన్ శాస్త్రి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ జాబ్ మేళాలో ఐటీ, నాన్ ఐటీ, ఫార్మా, బ్యాంకింగ్, ఫైనాన్స్ తదితర 50కి పైగా కంపెనీల ప్రతినిధులు హాజరై ప్రతిభ కలిగిన అర్హులైన బ్రాహ్మణ నిరుద్యోగ యువతకు తమ కంపెనీ లలో ఉద్యోగ అవకాశం కల్పిస్తారని తెలిపారు. 2500 మంది బ్రాహ్మణ నిరుద్యోగులు ఈ జాబ్ మేళాలో పాల్గొనేలా చర్యలు తీసుకుంటున్నా మన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి 250 మంది నిరుద్యోగులు జాబ్ మేళాకు హాజరు అయ్యేవిధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నవంబర్ 22వ తేదీన గుంటూరులో క్యూఆర్ కోడ్‌తో ఉన్న మెగా జాబ్ మేళా పోస్టర్లను ప్రజా ప్రతినిధులు చేతుల మీదుగా ఆవిష్కరణ జరుగుతుందని ఏఎల్ఎన్ శాస్త్రి తెలియజేశారు.

చిన్న జలాలపురంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర

మొక్కలు నాటుతున్న దృశ్యం

శింగనమల, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

మండల పరిధిలోని చిన్న జలాలపురం గ్రామంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా టిడిపి యూత్ నాయకుడు సుధాకర్ ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాధకృష్ణ, ఎరిస్వామి, నాగేంద్ర, పోతన్న, సురేష్, నారాయణస్వామి, ప్రసాద్, విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు.

స్కూల్ క్లస్టర్ కార్యదర్శిగా గొర్తి వెంకట్

- ఏకగ్రీవంగా ఎంపిక పలువురి అభినందనలు

నియామక పత్రం అందజేస్తున్న దృశ్యం

అనంతపురం కల్చరల్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

అనంతపురం రూరల్ మండల పరిధిలోని పాపంపేట స్కూల్ కాంప్లెక్స్ క్లస్టర్ కార్యదర్శిగా ప్రముఖ విద్యావేత్త గొర్తి వెంకటస్వామి ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. కక్కలపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న ఆయనను ఈ సందర్భంగా పలువురు ప్రత్యేకంగా అభినందించారు. పాపంపేట జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు పుల్లా లక్ష్మిదేవి చేతులమీదుగా నియామక పత్రం అందుకున్నారు. 1996 డీఎస్సీ ద్వారా ఎంపికైన వెంకట్ తొలుత యాడికి మండలం రామరాజు పల్లి ఎంపీపీ స్కూల్లో పనిచేశారు. 1999లోనే అక్కడ టిసి సెంటర్ కార్యదర్శిగా ఎంపికయ్యారు. 2011లో కృష్ణమరెడ్డి పల్లి ఎంపీపీఎస్ హెడ్మాష్టర్ గా పనిచేస్తూ, చియ్యేడు సెంటర్ కార్యదర్శిగా నియమితులయ్యారు. ఆయన శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో ఎం.ఏ., (ఆర్థిక శాస్త్రం) బి.ఎడ్., (సోషల్ స్టడీస్), ఎం.ఫిల్., (మండల పరిషత్ నిధుల వినియోగం : ఒక అధ్యయనం) పూర్తిచేశారు. విద్యార్థుల సమగ్రాభివృద్ధికి నిరంతరకృషి సాగిస్తున్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రత్యేకశ్రద్ధ చూపుతూ, సొంత నిధులతో పాఠశాలకు మంచినీటి ఏర్పాటు కూడా చేస్తున్నారు. ప్రముఖ విద్యావేత్త, రాయలసీమ ప్రజాసమాఖ్య అధ్యక్షులు గొర్తి వెంకటస్వామి అరుదైన ఘనతను కూడా సాధించారు. ప్రభుత్వ పాఠశాలలో 1998 ఆగష్టు నుంచి 2025 ఆగష్టు 15 వరకు 50 సార్లు జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. వృత్తినే దైవంగా భావిస్తూ, దశాబ్దాలుగా నిబద్ధతతో సేవలందిస్తున్నారు ప్రధానోపాధ్యాయులు గొర్తి వెంకటస్వామి. ఎక్కడ పనిచేసినా మానవత్వంతో తన ప్రత్యేకతను చాటుకుంటున్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అధికారులు, పాఠశాల యాజమాన్య కమిటీతో తగిన సమన్వయం కొనసాగి స్తున్నారు. విధి నిర్వహణకు సామాజిక బాధ్యతను జోడించి స్ఫూర్తిగా నిలుస్తున్నారు. పాఠశాల ప్రాంగణాన్ని పరిశుభ్రం చేయడంలో, అక్కడ పచ్చదనాన్ని పెంచడంలో తనకు తానే సాటి అని పలుసార్లు నిరూపించుకున్నారు. విద్యార్థులకు పాఠ్యాంశాల బోధనతో పాటు, పాఠశాలలో ఆరోగ్య కరమైన వాతావరణాన్ని నెలకొల్పుతున్నారు. క్రమశిక్షణ, ఆత్మవిశ్వా సంతో పాటు పిల్లలకు స్వచ్ఛమైన గాలి కూడా అందేలా కృషి చేస్తున్నారు. వ్యక్తిత్వ వికాస పాఠాలను తనదైన శైలిలో చెబుతూ వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపుతున్నారు. పరీక్షలంటే భయం లేకుండా సన్నద్ధం చేస్తూ, పిల్లల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుతున్నారు. ప్రభు త్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థుల సమగ్ర వికాసానికి నిరంతరం కృషి సాగిస్తున్నారు. అవసర మైతే సొం త నిధులను సైతం వెచ్చి స్తున్నారు ప్రధానోపాధ్యాయులు గొర్తి వెంకటస్వామి. స్థానిక ప్రజాప్రతి నిధులు, గ్రామస్తుల సహకారంతో ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దేందుకు తన వంతు కృషి సాగిస్తున్నారు. హెడ్మాష్టర్ వెంకట్ సేవానిరతిని ఉపా ధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, గ్రామస్తులు ప్రత్యేకంగా ప్రశంసి స్తున్నారు.

మెడికల్ కళాశాలలు లీజుకి ఇచ్చే విధానాన్ని రద్దు చేయాలి

- పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.వీరేంద్రప్రసాద్

నిరసన వ్యక్తం చేస్తున్న పిడిఎస్‌యు నాయకులు

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ వైద్య విద్య చదువుకోవడానికి అడ్డుగా ఉన్న 107, 108 జీవోలను రద్దు చేయాలని అనంతపురం టౌన్‌లో అంబేద్కర్ విగ్ర హం దగ్గర విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.వీరేంద్ర ప్రసాద్, ఐసా జాతీయ సభ్యులు బీ వేమన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి సిద్దు మాట్లాడుతూ.. రాష్ట్రంలో 17 ప్రభుత్వ వైద్య కళాశాలలు ఏర్పాటుకు జాతీయ వైద్య మండలి అనుమతితో నిధులు సమకూర్చింది, ఈ కళాశాలను ఏర్పాటు చేసేటప్పుడు ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ విద్యార్థులకు దూరం చేసే విధంగా107, 108 జీవోను తీసుకొచ్చాయని, మా ప్రభుత్వం వైద్య విద్యా ర్థులకు అండగా నిలుస్తుందని లోకేష్ బాబు తన యువగళం పాదయాత్రలో వైద్య విద్యార్థులందరికీ సమాన విద్యను అందిస్తామని ఉచిత విద్యను అందిస్తామ ని ప్రతి విద్యార్థికి న్యాయం చేస్తావని చెప్పి అధికారంలోకి రాగానే మాట మార్చారన్నారు. వైద్య కళాశాలలను ప్రభుత్వమే నడిపే విధంగా చర్యలు తీసుకో వాలని లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా పిడిఎస్యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో పిడిఎస్‌యు నగర అధ్యక్షులు బండారు శంకర్, హేమంత్, సతీష్, రాహులు, ఉదయ్ బాబు, ఉదయ్ కిరణ్, ప్రసాద్, బాలు ఇతర నాయకులు పాల్గొన్నారు.

యస్వీ డిగ్రీ, పిజి కళాశాలలో ఎంప్లాఎబిలిటీ స్కిల్స్‌పై శిక్షణా కార్యక్రమం ముగింపు

శిక్షణ కార్యక్రమంలో పొందిన సర్టిఫికెట్లను చూపుతున్న విద్యార్థులు

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

స్థానిక యస్వీ డిగ్రీ, పిజి కళాశాలలో ఎపిఐటిఎ, మహేంద్ర ప్రైడ్ క్లాస్ రూమ్ నాంది పౌండేషన్ వారి ఆధ్వర్యంలో తృతీయ సంవత్సరం విద్యార్థినీలకు ఎంప్లాఎబిలిటీ స్కిల్స్ పై శిక్షణా కార్యక్రమాలు గత ఆరు రోజులుగా నిర్వహించారు. చివరి రోజు ముగింపు కార్యక్రమంలో కళాశాల చైర్మన్ సి.చక్రధర రెడ్డి మాట్లాడుతూ.. ఉద్యోగాన్ని పొందడంలో ఎంప్లాఎబిలిటీ స్కిల్స్ అనేవి కీలక పాత్ర పోషిస్తాయని కావున ప్రతి యొక్క విద్యార్థి ఎంప్లాఎబిలిటీ స్కిల్స్ పెంపొందించుకోవాలని తెలియ జేస్తూ శిక్షణా కార్యక్రమంలో పాల్గొని శిక్షణ పొందిన విద్యార్థినిలకు ప్రశంసా పత్రాలను అందజేశారు. అనంతరం ఎపిఐటిఎ డిఎంఎం రాజగోపాల్ మాట్లాడుతూ..ఇలాంటి శిక్షణా కార్యక్ర మాలను ప్రతి ఒక్క విద్యార్థి వినియోగించుకోవాలని తెలియపరిచారు. అనంతరం శిక్షణా కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్.ఏ.వి.ప్ర సాద్, ఏవో.ఏ.శ్రీనాథ్, ప్లేస్మెంట్ అధికారి యస్.సాయిరామ్, మహేంద్ర ప్రైడ్ క్లాస్ రూమ్ నాంది పౌండేషన్ శిక్షణ అధికారులు వై.శ్రేణివాసరావు ,వై.హరికుమార్ అధ్యాపకులు ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు .

ఆర్‌డిటి సంస్థకు ఎఫ్‌సిఆర్ఎ రెన్యువల్ కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురండి

- శాసనసభ్యులను కలిసిన దళిత సంఘాల నాయకులు

ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజా ప్రతినిధులు అనంతపురం శాసన సభ్యులు దగ్గుపాటి వెంకట్ ప్రసాద్‌కి, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి ఆర్‌డిటి కోసం మేము సైతం కరపత్రాలు అందించారు. పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి అసెంబ్లీ సమావేశాల్లో ఆర్డిటి సంస్థ గురించి మాట్లాడినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసినట్లు తెలిపారు. మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, ఎమ్మెల్యే ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు డా ఎస్‌కె.తిరుపాలు, ఎస్సీ, ఎస్టీ పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లోలూరు బండారు కుల్లాయప్ప, సోషల్ వర్కర్ ఎం.అజయ్ బాబు, ఓబులేసు సురేష్, ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల అధ్యక్షులు రాచేపల్లి పాండు, ఎస్సీ ఎస్టీ పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శి నర్సంపల్లి లింగమయ్య, ఎమ్మెస్ ఎఫ్ మంత్రి సుదర్శన్, రామాంజనేయులు, నాగరాజు, ఓబుళపతి, తదితరులు పాల్గొన్నారు.

డెంగ్యూ శాంపిల్స్ మైక్రో బయాలజీ ల్యాబ్ కు పంపాలిప్రైవేట్ ఆస్పత్రులను ఆదేశించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈబి దేవి

మలేరియా అధికారులతో సమావేశమై మాట్లాడుతున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి

అనంతపురం వైద్యం సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

జిల్లాలోని ప్రైవేట్ ఆస్పత్రులలో ఉన్న ల్యాబ్ లలో సేకరించే డెంగ్యూ శాంపిల్స్ జిల్లా కేంద్రంలోని మలేరియా కార్యాలయంలోని మైక్రోబయాలజీ ల్యాబ్ కు పంపాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ప్రైవేట్ ఆస్పత్రుల ప్రతినిధుకు ఆదేశించారు. శనివారంశజిల్లా మలేరియా అధికారి ఓబులు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశం లో ఆమె పాల్గొని మాట్లాడుతూ ప్రైవేటు ఆసుపత్రుల నిర్వాహకులు తమ ఆసుపత్రులలో జ్వరంతో చేరిన రోగుల నుండి అనుమానిత డెంగీ కేసుల సీరం శాంపిల్స్ సేకరించి డెంగు నిర్ధారణ కొరకు ఎలిసా పరీక్ష చేయుటకు అనంతపురం వైద్య కళాశాలలోని మైక్రో బయాలజీ లేబరేటరీ కి తప్పక పంపించాలని చెపుతూ నగరంలోని అన్ని ల్యాబ్ ల టెక్నీషియన్లతో ఒక గ్రూపును తయారు చేసి సబ్ యూనిట్ అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు అదేవిధంగా గుత్తి గుంతకల్ మరియు తాడిపత్రి ఆసుపత్రులలో మ్యాక్ ఎలిసా పరీక్షలు జరిగేటట్లు చూడాలని జిల్లా మలేరియా అధికారి మరియు సబ్ యూనిట్ అధికారులకు సూచించారు. జ్వర శాంపుల్స్ పంపని ప్రైవేటు ఆసుపత్రులపై, ల్యాబ్ ల పై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం మలేరియా అధికారి ఓబులు మాట్లాడుతూ గసబ్ యూనిట్ అధికారులందరూ ఆశ, ఏఎన్ఎం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సూపర్వైజర్లు మరియు వైద్యాధికారులతో సమన్వయం చేసుకుంటూ డెంగ్యూ మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా జ్వరాలను అరికట్టడానికి గ్రామ సచివాలయ , వార్డు సచివాలయ సిబ్బందితో కలిసి తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లాలో తరచు డెంగీ కేసులు నమోదవుతుం డడంతో ఆందోళనకర పరిస్థితి నెలకొందని కావున ఇప్పటినుండి అయినా జాగ్రత్త వహించి క్షేత్రస్థాయిలో పర్యటించి ఆంటీ లార్వా మరియు దోమల నియంత్రణకు స్ప్రేయింగ్ , ఫాగింగ్ చర్యలు చేపట్టాలని అదేవిధంగా జ్వరం బాధితులను ప్రభుత్వ ఆసుపత్రులకు పంపి సత్వరమే అవసరమైన చికిత్స తీసుకునేటట్లు చూడాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆరోగ్య విస్తరణ అధికారి గిరిధర్ రెడ్డి, అనంతపురం,గుత్తి, తాడిపత్రి, కళ్యాణదుర్గం, రాయదుర్గం సబ్ యూ నిట్ అధికారులు, సూపర్వైజర్లు రమేష్ శ్రీధర్ మూర్తి,మధు పాల్గొన్నారు.

మండల వ్యాప్తంగా స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర

మొక్కలు నాటుతున్న దృశ్యం

కూడేరు, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

మండలంలో ప్రతి నెల మూడవ శనివారం రోజున జరిగే స్వచ్ఛ్ ఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా అన్ని గ్రామ పంచాయతీలలో పచ్చధనం పరిశుభ్రత కోసం మొక్కలను నాటించడం జరిగింది. ఇందులో భాగంగా కూడేరు గ్రామపంచాయతీలో గల ఎంపీడీవో కార్యాలయంలో ఇన్స్టిట్యూషన్ ప్లాంటేషన్ క్రింద ఎంపీడీవో కుళాయిస్వామి మరియు సర్పంచ్ శ్రీమతి మీనుగ లలితమ్మ ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగినది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో రాధాకృష్ణ, పిఆర్ జేఈ రమణయ్య, ఏపీఓ పోలేరయ్య, ఈసీ రాజేష్, పంచాయతీ కార్యదర్శి రమాదేవి, స్థానిక టీడీపీ నాయకులు జయ ప్రకాష్ గౌడ్, బాట వెంకటేశ్, బొమ్మయ్య, నారాయణస్వామి, కుమ్మరి గోవిందు సచివాలయం సిబ్బంది మరియు ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

రాములోరి రథ నిర్మాణానికి విరాళం

- వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆలూరు సాంబశివారెడ్డి

అమ్మవారి పేట గ్రామస్తులతో ఆలూరు సాంబశివారెడ్డి

శింగనమల, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

నియోజకవర్గ పరిధిలోని బుక్కరాయ సముద్రం మండలం అమ్మవారి పేట గ్రామంలో జరగబోయే శ్రీశ్రీశ్రీ రాములోరి రథ నిర్మాణానికి వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్టేట్ అడ్మిన్ హెడ్, ఎన్ఆర్ఐ వింగ్ కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి రూ.25వేలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో తనను కలిసిన అమ్మవారి పేట గ్రామస్తులతో ఆయన మాట్లాడుతూ.. రాబోయే రథోత్సవం కార్యక్రమాన్ని విజయవంతంగా ఘనంగా నిర్వహించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆలూరు సాంబశివారెడ్డిని అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

కానిస్టేబుల్, టీచర్ ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులు

టీచర్ ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులను సన్మానిస్తుంది

ఎస్పీకి కృతజ్ఞతలు తెలియజేస్తున్న పదోన్నతి పొందిన పోలీసులు

అనంతపురం కలెక్టరేట్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

మీరు చూపిన చొరవ కృషి వల్ల మా జీవితాలు నిలబడ్డాయంటూ జిల్లా ఎస్పీ ని ప్రశంసించిన అభ్యర్థులు. జిల్లా పోలీస్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్ స్టడీ సెంటర్ , డిజిటల్ లైబ్రరీ లో ప్రిపేర్ మరియు పోలీస్ పరేడ్ మైదానంలో సాధన చేసిన వారిలో 48 మందికి కానిస్టేబుల్ ఉద్యోగాలు వచ్చాయి. పోలీసు కానిస్టేబుళ్లుగా జిల్లాలో విధులు నిర్వర్తిస్తున్న ఐదుగురికి టీచర్ ఉద్యోగాలు రావడం జరిగిందని జిల్లా ఎస్పీ పి. జగదీష్ చెప్పారు.ఉమ్మడి అనంతపురం జిల్లాలో 1993 మరియు 1995 బ్యాచ్ లకు చెందిన 36 మందికి హెడ్ కానిస్టేబుళ్ల నుండీ ఏఎస్సైలుగా పదోన్నతి కల్పించారు. ఈ మూడు కోవలకు చెందిన వీరంతా జిల్లా ఎస్పీని జిల్లా పోలీసు కార్యాలయంలో శనివారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఉద్యోగాలు సాధించడం అభినందనీయం అంకితభావం, పారదర్శకతతో కూడిన విధులు అందించాలని సూచించారు పదోన్న తులలో చొరవ మరియు ఉద్యోగాల సాధనలో అభ్యర్థులకు సహకారం అందించిన జిల్లా ఎస్పీ పి.జగదీష్ కి జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహాక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్ , గాండ్ల హరినాథ్ , సరోజలు కృతజ్ఞతలు తెలియజేశారు

ముద్దాయి అరెస్ట్, అతని వద్ద నుండి సుమారు రూ. 2,30,000/ల విలువ గల ఐదు మోటార్ సైకిళ్ళు స్వాధీనం

అనంతపురం కలెక్టరేట్ సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా పామిడి మండల నివాసి బోయ రమణను శనివారం అరెస్ట్ చేసి అతని వద్దనుండి 2 లక్షల 30 వేల విలువగల ఐదు మోటార్ సైకిల్ స్వాధీనం చేస్తున్నామని ఒకటో పోలీస్ స్టేషన్ సీఐ జి వెంకటేశ్వర్లు చెప్పారు. అనంతపురము జిల్లా ఎస్పీ పి జగదీష్ సూచనల మేరకు, అనంతపురము టౌన్ డి.ఎస్.పి శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో అనంతపురము 1 టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జి.వెంకటేశ్వర్లు మరియు సిబ్బందికి ముద్దాయి ఆచూకీ గురించి పెట్టిన ప్రత్యేక నిఘా తో వచ్చిన సమాచారము మేరకు శనివారం సాయంత్రం ముద్దాయిని అనంతపురము టౌన్, గుత్తి, రోడ్, మేడ పెట్రోల్ బంక్ వెనుక, కంప చెట్ల వద్ద అరెస్టు చేసి, అత

04ATP13_04ATP13.qxd 21-09-2025 AM 12:03 Page 1

కొత్తరోడ్ల ఏర్పాటుకు, రోడ్ల మరమ్మతులకు నిధులను మంజూరు చేయండి

- శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

శింగనమల నియోజకవర్గంలో కొత్తరోడ్ల ఏర్పాటుకు, రోడ్ల మరమ్మత్తులకు నిధులు మంజూరు చేయాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ వినతిపత్రం అందజేశారు. శనివారం అసెంబ్లీలో డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్‌ను నియోజకవర్గంలోని రోడ్లు అభివృద్ధి గురిం చి శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ కలిసి చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గత వైసిపి హయాంలో నియోజకవర్గం లోని చాలా రోడ్లు అభివృద్ధికి నోచుకోక నిర్లక్ష్యానికి గురయ్యాయని, కనీసం రోడ్ల మరమ్మత్తు పనులు కూడా చేపట్టకపోవడంతో అనేకగ్రామాల్లో రోడ్లు చాలా అధ్వాన పరిస్థితుల్లో ఉన్నాయని, ఈ నేపథ్యంలో పంచాయితీ రాజ్ శాఖ తరుపున నిధులు మంజూరు చేయాలని కోరారు. అలాగే గండికోట రిజర్వా యర్ నీటి ప్రాజెక్టుకు సంబంధిం చిన సమగ్ర నివేదికను ఆర్‌డబ్ల్యూ ఎస్, మిగతా శాఖల ద్వారా పరిపాలన అనుమ తులు మంజూరు చేయాలని కోరారు. నియోజకవర్గ వ్యాప్తంగా తాగునీటి సమస్య ఎక్కువగా ఉందని, ముఖ్యంగా పుట్లూరు, యల్లనూరు మండలాల్లో నీటి సమస్య పరిష్కారానికి గండి కోట నీటి ప్రాజెక్టు ఎంతో సౌలభ్యంగా ఉంటుందన్నారు. జలజీవన్ మిషన్ ద్వారా నీటి ప్రాజెక్టులకు పంచాయితీ రాజ్ శాఖ తరుపున అను మతులు ఇవ్వాలని కోరారు. విషయాలన్నీ విన్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సానుకూలంగా స్పందించి, నిధుల మంజూరు కొరకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు ఆమె తెలిపారు.

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు వివరిస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

అనంత జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

- మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, కేరళ మాజీ డీజీపీ శంకర్ రెడ్డి - పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి - అందరి సహకారంతో జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తా

- అనంత జిల్లా నూతన కలెక్టర్ ఆనంద్

అనంతపురం, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లా కలెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు తీసుకున్న ఓ.ఆనంద్‌ను పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మె ల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, కేరళ మాజీ డీజీపీ శంకర్ రెడ్డి, పీవీకేకే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డిలు మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతపురం జిల్లా కలెక్టరేట్ ఆఫీసులో ఉన్న కలెక్టర్ ఆనంద్‌ను శనివారం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డితోపాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, మాజీ డిజిపి శంకర్ రెడ్డి, పీవీకేకే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డిలు పుష్ప గుచ్చం అందించి శాలువాతో సన్మానించి సత్కరించారు.

వెనుకబడిన అనంతపురం జిల్లాకు ఆనంద్ కలెక్టర్‌గా రావడం ఎంతో గర్వకారణమని వారు కొనియాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలు, పలు అభివృద్ధి కార్యక్రమాలను దిగ్విజయంగా కొనసాగిస్తూ అనంత జిల్లా అభివృద్ధికి పనిచేసి ప్రజల మన్న నలు పొందేలా మీ పాత్ర పోషి ంచాలని నూతన కలెక్టర్‌ను కోరారు. కలెక్టర్ ఆనంద్ మాట్లా డుతూ..అనంత జిల్లా తనకు కొత్త అయినప్పటికీ ఈ ప్రాం తం, ఇక్కడి ప్రజలు ఎంతో ఇష్ట మన్నారు. ఇలాంటి జిల్లాలో తాను కలెక్టర్‌గా పనిచే యడం ఎంతో అదృష్టంగా భావి స్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అప్ప గించిన బాధ్యతలను సక్రమ ంగా నిర్వర్తిస్తానని, జిల్లా అభివృ ద్ధికి పనిచేస్తూ, ప్రజల సమస్యల పరి ష్కారానికి జిల్లా ప్రజా ప్రతిని ధులు, జిల్లా అధికారులు, ప్రజల సహకారంతో ప్రతి ఒక్కరితో కలసి మెలసి పనిచేసి జిల్లాను ప్రజల అభివృద్ధి బాటలో నడిపిస్తానని కలెక్టర్ ఆనంద్ ఈ సందర్భంగా వారితో తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

కలెక్టర్ ఆనంద్‌కు పుష్పగుచ్చం అందజేస్తున్న మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి

పరిశుభ్రమైన రాయదుర్గం కోసం కలసి పనిచేద్దాం

పట్టణ ప్రజలకు శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు విజ్ఞప్తి

రాయదుర్గం సెప్టెంబరు 20, ప్రభాతవార్త

రాయదుర్గం పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి తమ వంతు బాధ్యతగా ప్రతి ఒక్కరూ పని చేయడానికి కలసి రావాలని పట్టణ ప్రజలకు శాసన సభ్యులు కాలవ శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. రాయదుర్గం పట్టణంలోని 15వ వార్డులో శనివారం ఆయన స్వచ్ఛతహి సేవ స్వచ్ఛోస్తావ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ సిబ్బందితో కలిసి పట్టణంలో చెత్త, చదారాన్ని తొలగించటంతో పాటు మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వ పిలుపుమేరకు ప్రతి మూడవ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ద్వారా పరిసరాల పరిశుభ్ర తకు ఆధిక ప్రాధాన్యత ఇస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ను నిషేధించే విధంగా ప్రజల్లో చైతన్యం తీసుకురావడం, భారీ ఎత్తున మొక్కలు పెంపకాన్ని చేపట్టడం జరుగుతుం దన్నారు. ప్రధానమంత్రి మోడీ జన్మదినం సందర్భంగా ఈనెల 17వ తేదీ నుండి అక్టోబర్ రెండవ తేదీ గాంధీ జయంతి వరకు పర్యావరణ పరిరక్షణ, పరిసరాల పరిశుభ్రత పనులు విరివిగా చేపట్టాల్సి ఉందన్నారు. రాయదుర్గం పుర పౌరులు, స్వచ్ఛంద సేవకులు, నాయకులు, కౌన్సిలర్లు ఎవరికి వారు బాధ్యత తీసుకుని ప్రజలను చైతన్య పరుస్తు అందరి భాగస్వాముతో రాయ దుర్గాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి కలసి రావాలని పిలుపునిచ్చారు. ఇప్పటి నుండి అక్టోబర్ రెండు వరకు మనమంతా కలసి పనిచే సిన తరువాత పట్టణ పరిశుభ్ర తలో ఏ విధమైన మార్పు తీసు కురా గలి గామ న్నది అంచనా వేసు కోవాలన్నా రు. ముఖ్యంగా పార్టీ నాయకు లు, కౌన్సిలర్లు ఈ విషయంలో శుద్ధ వహించాలన్నారు. 2014 19 మధ్యన గత టిడిపి ప్రభు త్వంలో రాయదుర్గం నియోజ కవర్గ వ్యాప్తంగా 7.50 లక్షల మొ క్కలు నాటించి అందులో 70 మొక్కలను సంరక్షించుకో గలిగా మని వివరించారు. ప్రస్తుతం రాయ దుర్గం నుండి వెళ్లే ప్రధాన రహదారుల రోడ్లకు ఇరువైపులా యేపుగా పెరిగిన పచ్చని చెట్లు దర్శనమిస్తున్నాయన్నారు. ఆనాడు ప్రజలందరి భాగస్వామ్యం ద్వారానే అది వీలైందని గుర్తు చేశారు. ఏపుగా పెంచిన చెట్ల వల్ల కొంతవరకు పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించి గాలి నాణ్యత పెంచగ లిగా మన్నారు. అదే స్ఫూర్తితో పరిసరాల పరిశుభ్రత, మొక్కల పెంపకం, ప్లాస్టిక్ వస్తువుల వాడక ంపై నిషేధం అంశాలపై ప్రజల్లో పెద్ద ఎత్తున అవ గాహన తీసుకురావాలని కాలవ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కొండాపురం శ్రీనివాసులు పోరాళ్ల పురుషోత్తం, గాజుల వెంకటేశులు, బండి భారతి, ప్రశాంతి, కడ్డిపూడి మహబూబ్ బాషా,సంపత్ కుమారి, తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటుతున్న కాలువ

మహిళల ఆరోగ్య పరిరక్షణకు కూటమి పాలనలో పెద్దపీట... ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు

- వైద్యులు మహిళలకు నాణ్యమైన వైద్యం అందించాలి

ప్రభుత్వ వైద్యశాలల్లో సేవలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

మడకశిర టౌన్ సెప్టెంబర్ 20 ప్రభాతవార్త.

మహిళల ఆరోగ్య పరిరక్షణకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు అన్నారు. నియోజకవర్గంలోని రోళ్ల మండలంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో ఏర్పాటు చేసిన స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు శనివారం పాల్గొన్నారు. ఆసుపత్రిలో మహిళలకు అందుతున్న వైద్య సేవలను ఎమ్మెల్యే స్వయంగా పరిశీలించారు. మహిళల వార్డులకు వెళ్లి, మహిళలతో వైద్య సేవలపై ఆరా తీశారు. కూటమి ప్రభుత్వం ప్రజారోగ్యానికి ప్రథమ ప్రాధాన్యతనిస్తోందని, మహిళల ఆరో గ్యాన్ని సంరక్షించేందుకు అవసరమైన చర్యలు చేపడుతోందని మహిళలకు వివరించారు. మహిళలు ప్రభుత్వ వైద్యశాలల్లో అందుతున్న వైద్య సదుపా యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రు లకు వచ్చే మహిళలకు వైద్యులు నాణ్యమైన వైద్యాన్ని అందించాలని, మహిళల ఆరోగ్య పరరక్షణ పట్ల చిత్తశుద్ధితో వ్యవహరించాలని వైద్యులకు సూచించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస మూర్తి, వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారా యణ, మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి, రోళ్ల సింగిల్ విండో చైర్మన్ దాసిరెడ్డి, మం డల కన్వీనర్ ఈరన్న, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో రిబ్బన్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు

సీఎంఆర్ఎఫ్ పథకానికే వన్నె తెచ్చిన చంద్రబాబు

- సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

అగళి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త

సీఎంఆర్ఎఫ్ వ్యవస్థకే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వన్నె తెచ్చా డని, ఆపదల్లో, కష్టాల్లో ఉన్నవారిని ఆదుకోవడం కోసం సీఎంఆర్ఎఫ్ వ్యవస్థ ఉందని, గత ప్రభుత్వ హయాంలో సిఎంఆర్ఎఫ్ వ్యవస్థకు తూట్లు పొడిచారని, ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు వచ్చిన తర్వాత గతంలో అధికారంలో ఉన్నప్పుడు కూడా దాదాపు నియోజకవర్గానికి 40 కోట్ల వరకు పేదలకు పంపిణీ చేశారు. గత వైఎస్ఆర్‌సిపి హయాంలో మీకే అర్థం అవుతుందని, కష్టాల్లో ఉన్నారంటే చంద్రబాబు అండ్ టీం అక్కడ ఉంటుంది. మడకశిర క్యాంపు ఆఫీసులో నియోజకవర్గంలోని ఆపరేషన్ చేయించుకున్న, ఇతర వైద్యం ఖర్చు చేసిన పేదలకు సిఎంఆర్ఎఫ్ ద్వారా చెక్కుల22.21 లక్షలను 45 మంది లబ్దిదారులకు ఎమ్మెల్యే ఎంఎస్. టిటిడి మెంబర్ రాజు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర ఇశ ఆధ్వర్యంలో చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వక్కలిగ కార్పోరేషన్ చైర్మన్ లక్ష్మినా రాయణ, మార్కెట్‌యార్డు చైర్మన్ గురుమూర్తి, జడ్పిటిసి ఉమేష్, కౌన్సిలర్లు, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ సర్పంచు చంద్రప్ప పాల్గొని పంపిణీ చేసిన వారిలో ఉన్నారు. అగళి మండలం నుంచి నాయకులు జడ్పిటిసి ఉమే ష్, సింగిల్ విండో అధ్యక్షులు కుమారస్వామి, కన్వీనర్ తిప్పేస్వామి, మార్కెట్ యార్డు డైరెక్టర్ కెంచు యాదవ్, మండల ఉపాధ్యక్షులు గాయత్రి హేమంత్, మాజీ ఎంపిపి బసవరాజు, నాయకులు శివకుమార్, మాజీ సర్పంచు శివలి ంగప్ప, స్వామి, జయరామ్, రమేష్, రంగ, రాజు తదితరులు పాల్గొన్నారు.

చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే దృశ్యం

పాల్గొన్న లబ్దిదారులు నాయకులు

జగన్‌కు కూల్చడం తప్పా నిర్మించడం తెలియదు

- మెడికల్ కళాశాలల విషయంలో వైసిపి నాయకులవి డ్రామాలు - ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

అనంతపురం సెప్టెంబరు 20 ప్రభాతవార్త

జగన్‌కు కూల్చడం తప్పా నిర్మించడం తెలియదని, మడికల్ కళాశాలల విషయంలో వైసిపి నాయకులవి డ్రామాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఎద్దేవ చేశాడు. శనివారం ఆయన 47వ డివిజన్ పరిధిలోని రంగస్వామి నగర్‌లో పార్టీ జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్‌తో కలిసి స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నగరంల 71,867 కార్డులు వున్నాయని, ఇప్ పటికే 47శాతం పంపిణీ పూర్తైందని, ఈ నెలాఖరులోపు అన్నింటిని అందజేస్తామన్నాడు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్‌లు మొత్తం డిజిటలైజేషన్ చేస్తూ, ఎక్కడ అవినీతికి తావులేకుండా పాలన సాగిస్తున్నారని, ప్రధాన మంత్రి నరేంద్ర మోడి దీపావళి కానుకగా జిఎస్టీ తగ్గించి పేద, మధ్యతరగతి వర్గాలకు పూర్తిస్థాయిలో ఊరట కల్పించారన్నాడు. దీనివల్ల ప్రజల్లో కొనుగోలు శక్తి పెరిగి ప్రభుత్వానికి ఆదాయం సమకూరుతుంద న్నాడు. వైసిపి నాయకులు గతంలో కేంద్రం నుంచి తీసుకొచ్చిన మెడికల్ కళాశాల నిధులను పక్కదారి పట్టించారని, అరకొరక నిర్మాణాలు చేపట్టి వాటికి కనీసం బిల్లులు కూడా చెల్లించలేదని ఆయన విమర్శించాడు. ఈ పరిస్థితుల్లో ముఖ్యమంత్రి పిపిపి మోడల్లో మెడికల్ కళాశాలలు నిర్మించడానికి నిర్ణయం తీసుకున్నాడని, ఈ పూర్తి ప్రక్రియ ప్రభుత్వం ఆధ్వర్యంలోనే వుంటుందన్నాడు. జగన్ హాయంలో

స్మార్ట్‌రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి, వెంకట శివుడు యాదవ్ తదితరులు

యూరియా సక్రమ వినియోగానికి సహకరించండి

రైతులకు శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు విజ్ఞప్తి

రాయదుర్గం టౌన్ సెప్టెంబరు 01 ప్రభాతవార్త

నియోజకవర్గంలోని రైతాంగానికి యూరియా కొరత తలెత్తకుండా ప్రభుత్వ పెద్దలు, ఉన్నతాధికారులతో నిత్య ం చర్చిస్తున్నానని శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు స్పష్టం చేశారు. రాయదుర్గంలోని ద్వామా ఏపీడి సమావేశ మందిరంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటుచేసిన ఎరువుల దుకాణదారుల సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రస్తుత సీజన్లో యూరియా వినియో గం భారీగా పెరిగిందన్నారు. రైతులు అవసరానికి మించి యురియాను వినియో గిస్తున్నారని తెలియ జేశారు. యూరియా అధిక వాడకం వల్ల దిగుబ డి పెరగదని వ్యవసాయ నిపుణులు సూచిస్తున్నా... వారి సూచనలను రైతులు పాటించడం లేదని ఆందోళన వ్యక్తపరిచారు. అధిక వినియోగం వల్ల భూసార, ఇతర సమస్యలు తలెత్తుతున్నాయన్న ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం యూరియా వినియోగాన్ని తగ్గించాలని ప్రయత్ని స్తోందన్నారు. ఇదే నేపథ్య ంలో రైతులు మాత్రం వినియోగాన్ని పెంచుకోవడంతో సమస్య జటిలమ వుతున్నట్లు కనిపిస్తోందన్నారు. రాయదుర్గం నియోజకవర్గంలో సాగు విస్తీర్ణం మేరకు ప్రస్తుత సీజన్లో 7150 మెట్రిక్ టన్నుల యూరియా అవసర మవుతు ందని వ్యవసాయ అధికారులు ప్రతిపాదించారన్నారు. ఇప్పటివరకు 6250 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా అయిందనీ, మరో 890 టన్నులు సరఫరా చేస్తే కోటా పూర్తవుతుందన్నారు. అయినప్పటికీ రైతులు యూరియా కోసం ఎగబడటం, ఆందోళనకు దిగడం చాలా బాధ కలిగిస్తుంది అన్నారు. డిమాండ్ అధికం కావడానికి అధిక వర్షాలు, మోతా దుకు మించి వినియోగం ప్రధా న కారణాలు గా కనిపిస్తున్నాయన్నారు. హెక్టారు విస్తీర్ణానికి సరిపోయే యూరియా పరి మాణాన్ని ఎకరానికే ఉప యోగిస్తున్నారు. ఈ విషయం పై రైతులు అవగాహన కల్పిం చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఏ ఏ పంటకు ఏ మేరకు యూరియా వినియో గించాలన్న సూచనలను వ్యవసా య శాఖ విస్తృతంగా రైతుల్లోకి తీసుకెళ్లాలన్నారు. స్థానిక డిమాండ్ అనుసరిస్తూ ప్రతిరోజు ఇదే అంశంపై తాను ప్రభుత్వ పెద్దలతో, సంబ ంధిత సరఫరా సంస్థలతో చర్చిస్తున్నానన్నారు. అధికార యంత్రాంగంతో విన్నవించి వీలైనంత ఎక్కువ మోతాదులో తెప్పిస్తున్నానని వివరించారు. అయినప్పటికీ రైతుల్లో ఆ విధమైన సంతృప్తి కనిపించడం లేదని ఆందోళన చెందారు. ప్రస్తుతం అసెంబ్లీ సమా వేశాలు జరుగుతున్న నేపథ్యంలో యూరి యా పరిస్థితిని సమీక్షించడానికి ఈ సమావేశం ప్రత్యేకంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. వ్యవసాయ అధికారు లు, వ్యాపారులు, రైతులతో సమిష్టిగా చర్చించాక వాస్తవ పరిస్థితిని ఈ సమావేశాలలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అదనంగా తెప్పించటానికి ప్రయత్నిస్తాను అన్నారు. రైతులు కూడా యూరియా సక్రమ వినియోగాన్ని పాటించి ప్రభుత్వానికి సహకరించాలని విన్నవించారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న MLA కాలువ శ్రీనివాసులు

ప్రభుత్వ ఖజానాను దోచుకోవడం కోసమే జగన్ మెడికల్ కాలేజీలను అడ్డుపెట్టుకున్నాడు... ఎమ్మెల్యే రాజు

కేవలం రూ.35కోట్లతో నిర్మాణాలు చేసి హంగామా చేయడం సిగ్గుచేటు - రూ.470కోట్ల ప్రాజెక్టుకు జగన్ ఖర్చు చేసింది 10శాతం కూడా లేదు - కేంద్రం ఇచ్చిన నిధులు తప్ప, రాష్ట్ర వాటాగా ఒక్క పైసా అయినా ఇచ్చావా జగన్? వైసీపీ నేతలు ప్రజలను తప్పుదోవ పట్టించాలని ప్రయత్నాలు చేస్తున్నారు

మడకశిర టౌన్ సెప్టెంబర్ 20 ప్రభాతవార్త.

వైసీపీ ఐదేళ్ల పాలనలో జగన్మోహన్ రెడ్డి పేద ప్రజల కోసం, పేద ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించడం కోసం ఏం అభివృద్ధి చేశాడని, ఏం ఉద్ధరించాడని అసంపూర్ణంగా వదిలేసిన మెడికల్ కాలేజీల వద్ద వైసీపీ నేతలు జగన్ ఫోటోలు పెట్టి హడావుడి చేస్తున్నారని మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం. ఎస్.రాజు ప్రశ్నించారు. కేవలం కమీషన్ల కోసం కక్కుర్తిపడిన జగన్మోహన్ రెడ్డి కాంట్రాక్టర్లను, రాష్ట్ర ఖజానాను నిలువుదోపిడీ చేయడం తప్ప, మెడికల్ కాలేజీలు ఎక్కడ కట్టాడో చెప్పాలని వైసీపీ నేతలకు సవాల్ విసిరారు. పెనుగొండలో వైసీపీ పాలనలో అసంపూర్ణంగా వదిలేసిన మెడికల్ కాలేజీ వద్ద పార్టీ నేతలు, కార్యకర్తలతో కలిసి ఎం.ఎస్.రాజు శనివారం పర్యటించారు. మెడికల్ కాలేజీ పేరుతో జగన్మోహన్ రెడ్డి చేసిన ఆర్థిక దోపిడీ విధానాన్ని మీడియా ముందు తీవ్రంగా ఖండించారు. మెడికల్ కాలేజీల నిర్మాణం, ప్రజారోగ్య పరిరక్షణ అనే అంశాల గురించి మాట్లాడే నైతిక హక్కు జగన్మోహన్ రెడ్డికి, వైసీపీ నేతలకు లేవు అని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్ ఎల్ ఎ ఎం.ఎస్.రాజు మాట్లాడుతూ వైసీపీ మాజీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, నాయకులు పెనుగొండ మెడికల్ కాలేజీ వద్దకు వచ్చి చాలా హంగామా చేస్తున్నార న్నారు. రూ.470కోట్లతో నిర్మించాల్సిన మెడికల్ కాలేజీకి వైసీపీ పాలనలో కేవలం రూ. 35కోట్లతో తాత్కాలిక నిర్మాణాలు అసంపూర్ణంగా చేసి ఏదో చేసేశాం అంటూ గొప్పలు చెప్పుకోవడం, కాలేజీ వద్ద జగన్ ఫోటోలు కట్టడం చాలా హాస్యాస్పదంగా ఉందని అని అన్నారు. జగన్మోహన్ రెడ్డి మెడికల్ కాలేజీలు కడుతుంటే చంద్రబాబు ఆపారంటూ అసత్య ఆరోపణలు చేయడం దుర్మార్గం. మాజీమంత్రి ఉషశ్రీచరణ్ ప్రజలను తప్పుదోవ పట్టించేలా, అసత్య వార్తలను ప్రచారం చేయడానికి ప్రయత్నించారు. రూ.1,450కోట్లు కేంద్రం విడుదల చేస్తే వాటిలో కొంచెం కొంచెం 17 మెడికల్ కాలేజీలకు కేటాయించి, ఖర్చు చేసి తామేదో సాధించేసినట్లు చెప్పడం ప్రజలను తప్పుదోవ పట్టించడమే. రాష్ట్ర ప్రభుత్వం నుండి జగన్మోహన్ రెడ్డి ఒక్క పైసా కూడా కేటాయించలేదు. 5 మెడికల్ కాలేజీలను 80శాతం లేదా 90శాతం నిర్మించారు, మిగిలిన కాలేజీలను గాలికొది లేశారు. 17మెడికల్ కాలేజీ లను తాను పూర్తిగా నిర్మించే శాననే భ్రమలో జగన్ బ్రతుకుతున్నాడు. కాంట్రాక్టర్ల వద్ద పూర్తిశాతం కమీషన్లు తీసుకున్న జగన్, కాలేజీల నిర్మాణం కూడా పూర్తయ్యిపోయిందని అనుకోవడం పిచ్చి తప్ప మరొకటి కాదు. వైసీపీ నేతలు ఒక్కసారి పెనుగొండ మెడికల్ కాలేజీ వద్దకు వచ్చి కళ్లు పెద్ద వి చేసుకుని చూస్తే వాస్తవాలు కనిపిస్తాయి. జగన్మోహన్ రెడ్డి పెట్టిన కళ్లజోడు పెట్టుకుని చూస్తే కాలేజీలు పూర్త యిపో యినట్లు అనిపిస్తుంది. రూ. 470కోట్లతో నిర్మించాల్సిన కాలేజీకి కేవలం రూ.35కోట్లే ఖర్చుపెట్టి హంగామా చేస్తే ప్రజలు నమ్మేస్తారా? ప్రజలు ఏమైనా అమాయ కులు అనుకుంటున్నారా? ప్రజలకు ఏమీ తెలియదు అనుకుంటున్నారా? ప్రజలకు అన్నీ తెలుసు, వాళ్లు అన్నీ గమనిస్తున్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలోనే స్విమ్స్, రిమ్స్, జినోమ్ వ్యాలీ, ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శి టీ, అత్యధిక సంఖ్యలో మెడికల్ కాలేజీలు వచ్చాయి. గోరంత చేసి కొండంత ప్రచారం చేసుకోవడం జగన్మోహన్ రెడ్డికి అలవాటు ఉంది. దానిలో భాగంగానే నేడు రాష్ట్రవ్యాప్తంగా తాను ఏదో సాధించేశానని చెప్పుకోవడం కోసం మెడికల్ కాలేజీల డ్రామా ఆడుతున్నాడు. జగన్మోహన్ రెడ్డి, వైసీపీ నేతలు వేసే డ్రామాలు ఏవీ చెల్లవు. ప్రజలను తప్పుదోవ పట్టించాలని ప్రయత్నిస్తే ప్రజలే వైసీపీ ముఠాకు తగిన బుద్ధి చెబుతారని గుర్తు పెట్టుకోవాలని ఎం.ఎస్.రాజు తీవ్ర స్వరంతో హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

,పెనుగొండ మెడికల్ కాలేజ్ ను పర్యటించిన మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు.

తాజా ఆకుకూరలు, కూరగాయలతోనే తల్లిబిడ్డకు పౌష్టికాహారం

అనంతపురం సెప్టెంబరు 20 ప్రభాతవార్త

తాజా ఆకుకూరలు, కూరగాయలతో కూడిన ఆహారమే తల్లిబిడ్డలకు పౌష్టికాహారమని అనంతపురం అర్బన్ అంగన్‌వాడి సిడిపిఓ అనురాధ, సూపర్‌వైజర్ విజయలక్ష్మిలు పేర్కొన్నారు. జాతీయ పోషణ మాసోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం నగరంలోని అశోక్‌నగర్, సాయినగర్ ప్రాంతాల్లో ప్రజా చైతన్య అవగాహన ర్యాలీలు చేపట్టడంతో పాటు సీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచి ఆహారం తీసుకుంటేనే తల్లిబిడ్డ ఆరోగ్యంగా వుంటారని, అంగన్‌వాడి కేంద్రాల్లో అందజేస్తున్న గుడ్లు, పాలతో పాటు తాజా ఆకుకూరలు, కూరగాయలు, చిరుధాన్యాలు తీసుకున్నపుడే కడుపులో పెరిగే శిశువు ఎదుగుదలతో పాటు ఆరోగ్యంగా వుంటుందన్నారు. అదేవిధంగా బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా వ్యవహించాలని వారు పిలుపునిచ్చారు. అశోక్‌నగర్ అంగన్‌వాడీ వర్కర్స్ చంద్రకళ, సరళాదేవి, సాయి నగర్ అంగన్‌వాడి వర్కర్స్ వి.శైలజ, బి.ఆరుణ, ప్రీస్కూల్ తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జాతీయ పోషణ మాసోత్సవంలో పాల్గొన్న సిడిపిఓ, సూపర్‌వైజర్ తదితరులు

ఈ సంవత్సరంలో కోటి మొక్కలను నాటడమే లక్ష్యం...కలెక్టర్ శ్యాంప్రసాద్

ధర్మవరం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

ప్రజలందరూ పర్యావరణ పట్ల బాధ్యతగా ఉండాలని, ఈ సంవత్సరంలో కోటి మొక్కలను నాటడమే లక్ష్యయము అని పుట్టపర్తి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా హిందూపూర్ రోడ్డు, ఎర్రగుంట బ్రిడ్జ్ అవతల గల రోడ్డు సమీపంలో స్వయంగా జిల్లా కలెక్టర్ మొక్కలను నాటారు. అనంతరం ఆర్డిఓ మహేష్, ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ సాయి కృష్ణ మొక్కలను నాటారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న స్వర్ణాంధ్రస్వచ్ఛంధ్ర కార్యక్రమంలో భాగంగా నేడు ధర్మవరం మున్సిపాలిటీలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించడం నాకేంతో సంతోషంగా ఉందని తెలిపారు. పట్టణ